జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 24 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 228 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# భూమి మీద ఎక్కడున్నా వాళ్లను వదిలిపెట్టను



## వీరయ్య హత్యను జీర్ణించుకోలేకపోతున్నాను

## హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

## 12 బృందాలతో దర్యాప్తు చేయిస్తున్నామన్నారు

## కరుడుగట్టిన నేరస్తులతో వీరయ్యను హత్య చేయించారు

**అమరావతి**

టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. వీరయ్య హత్యను జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. తాను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసిందని చెప్పారు. హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 12 బృందాలతో దర్యాప్తు చేయిస్తున్నామన్నారు కరుడుగట్టిన నేరస్తులతో వీరయ్యను హత్య చేయించారని, 53 కత్తిపోట్లు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అని సీఎం కీర్తించారు. యువగళం సమయంలో 100 రోజులు లోకేష్‌తో తిరిగారని గుర్తు చేశారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలోనూ రైతులకు అండగా నిలబడ్డాడన్నారు. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేకపోతున్నానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సీసీటీవీ కెమెరాల నుండి క్లూస్ కూడా తీసుకుంటున్నామని.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 912110 4784 కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీఎం సూచించారు. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారన్నారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతామని.. కఠిన శిక్ష విధిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. తమ కుటుంబ సభ్యుల్లాగా వీరయ్య కుటుంబాన్ని చూసుకుంటామన్నారు. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం - మిగతా 3లో



## పహల్గాం దాడికి దీటుగా బదులిస్తాం

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'పహల్గాం'లో జరిగిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యతో అమాయకుల ప్రాణాలను కోల్పోయారు
- ఈ దుర్ఘటన నన్ను కలచివేసింది
- మృతుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను.



## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

- పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీకి అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఫోన్ కాల్
- దాడిని తీవ్రంగా ఖండించి, మృతులకు సంతాపం తెలిపిన వాన్స్
- ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో భారత్‌కు అన్ని విధాల సహాయం చేస్తామని అమెరికా హామీ
- అంతకుముందే మోదీతో ఫోన్లో మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్
- దాడి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేసిన ప్రధాని మోదీ

## ఏపీ టెన్త్ ఫలితాలు.. బాలికలదే పైచేయి

### 93.90 శాతంతో అగ్రస్థానంలో మన్యం జిల్లా

### చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా



**అమరావతి**

ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వీరిలో 4,98,585 మంది పాసైనట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల్లో - మిగతా 3లో



## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు ఉగ్రవాదులు హతం
- భారత సరిహద్దుల నుంచి చొరబాటుకు యత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదులు
- ఉగ్రవాదుల నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఇతర ఆయుధాలు స్వాధీనం

## కూటమి పాలనలో స్కీమ్‌లు కాదు.. స్కామ్‌లు పెరిగాయి

### రాజమండ్రిలో అవినీతి జరగకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాను

### బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల వద్ద అనధికార పర్మిట్ రూములు విషయంలో కచ్చితంగా ఆందోళన చేస్తాం

### రాజమండ్రిలో మెజారిటీ రావడానికి నీ గొప్పతనం నీ కుటుంబం గొప్పతనం కాదు.



**తూర్పుగోదావరి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు మాజీ ఎంపీ మార్గాని భరత్. కూటమి ప్రభుత్వంలో స్కీములు అమలు చేయడం లేదను కానీ స్కాములు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు చెప్పారు కదా అని అధికారులు ఆలోచిం చకుండా అరెస్టులకు పాల్పడితే కచ్చితంగా భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ మాజీ ఎంపీ - మిగతా 3లో



## 6 గంటల్లో 3,300 మంది

- కశ్మీర్‌ను వీడుతున్న పర్యటకులు
- "ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం
- విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం
- ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం
- టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం.
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

# టెన్త్‌లో పూలే గురుకుల విద్యార్థుల హవా

- 95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపిన బీసీ విద్యార్థులు
- 29 స్కూళ్లో 100 శాతం ఫలితాలు
- ఈ విజయం సీఎం చంద్రబాబుదే
- బీసీ విద్యార్థుల ఫలితాలపై మంత్రి సవిత హర్షం



**అమరావతి**

పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతీ సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సష్టించిన విషయం విధితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 - మిగతా 3లో




## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

- ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం
- బాధితుల ఆవేదనను ప్రతీ భారతీయుడు అనుభవిస్తున్నాడు అని ట్వీట్
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- కాల్పులు జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన అమిత్ షా

# పహల్గాం దాడికి దీటుగా బదులిస్తాం

**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడుల వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టబోమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడిపై రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యతో అమాయకులు ప్రాణాలను కోల్పోయారు. ఈ దుర్ఘటన నన్ను కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను. ఉగ్రవాదంపై దేశం సంకల్పాన్ని పునరావృతం చేయాలనుకుంటున్నాను. భారత్‌ను ఎవరూ భయపెట్టలేరు. ప్రభుత్వం అవసరమైన ప్రతి చర్య తీసుకుంటుందని దేశ ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని మాత్రమే కాదు, తెరవెనుక ఉన్న ఎంతటివారినైనా ఉపేక్షించబోం. ప్రతీకారం తీర్చుకుంటాం' అని హెచ్చరించారు.



**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా.. వారి వెనుక ఎవరున్నా**

ఉగ్రవాద దాడి తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు త్రివిధ దళాదిపతులతో రాజ్‌నాథ్ సింగ్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎకె సింగ్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాతే పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా.. వారి వెనుక ఎవరున్నా విడిచి పెట్టమంటూ ఘాటుగా స్పందించారు.

**సాయంత్రం కేంద్ర కేబినెట్ సమావేశం**

రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలతో కశ్మీర్, పీవోకేలో ఉగ్రవాదుల ఏరివేతకు కేంద్రం ఆపరేషన్? చేపట్టేందుకు సిద్ధమైందంటూ పలు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అందుకు ఊతం ఇచ్చేలా ప్రధాని మోదీ,రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు వరుస సమావేశాలు నిర్వహించారు. హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే కశ్మీర్ పరిస్థితులను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రధాని మోదీకి వివరించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. కేంద్రం ఆదేశాల అమలుకు త్రివిధ దళాధిపతులు సిద్ధమనే సంకేతాలిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి ప్రధానాంశంగా సాయంత్రం కేంద్ర కేబినెట్ సమావేశం జరగనుంది. సమావేశం అనంతరం కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ బుధవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ హేయమైన దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాన్స్, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఆగ్రాలో ఉన్న వాన్స్.. ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడుతూ, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో భారత ప్రజలకు అమెరికా అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో అవసరమైన పూర్తి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్‌ల మద్దతు, సంఘీభావ సందేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ దాడిపై సంతాపం తెలిపారు. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్, సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నిలుస్తాయని ఉద్ఘాటించారు. ఈ పిరికిపంద చర్యకు పాల్పడిన వారిని, దాని వెనుక ఉన్న శక్తులను కఠినంగా శిక్షించడానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

**జేడీ వాన్స్ టూర్ సందర్భంగా కశ్మీర్‌లో ఉగ్రదాడి.. గుర్తుచేసిన బిల్ క్లింటన్ సందర్శన**



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తున్న సందర్భంగా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి జరిగింది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ వ్యాలీలో మంగళవారం ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. 26 మంది మరణించగా 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి దేశవ్యాప్తంగా కలకలం రేపింది. కాగా, అమెరికా అగ్ర నేత భారత్‌ను సందర్శించిన సందర్భంగా ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడటం ఇది రెండోసారి. 2000 మార్చిలో నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మార్చి 20న అనంత్‌నాగ్ జిల్లాలోని చిట్టిసింగ్‌పోరా అనే మారుమూల గ్రామాన్ని ఉగ్రవాదులు చుట్టుముట్టారు. రాత్రి 7.20 గంటల సమయంలో ఇండియన్ ఆర్మీ యూనిఫారం ధరించిన టెర్రరిస్టులు సిక్కులు ప్రధానంగా నివసించే ఈ గ్రామంలోకి ప్రవేశించారు. ఆపిల్ తోటలు, పొలాల్లో నుంచి నిశ్శబ్దంగా చేరుకున్నారు. మరోవైపు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్థులు కొవ్వొత్తులు, లాంతర్లు వెలిగించారు. నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత తొలి పర్యటన గురించిన వార్తలను రేడియోలో వింటున్నారు. కొందరు స్థానిక గురుద్వారాల్లో సాయంత్రం ప్రార్థనల తర్వాత తమ ఇళ్లకు చేరుకున్నారు. కాగా, సిక్కు ప్రజలు ఎవరి పనుల్లో వారు బిజీగా ఉండగా ఉగ్రవాదులు చెలరేగిపోయారు. గుంపులుగా విడిపోయి ప్రార్థనా స్థలాలు, షాపులు, ఇళ్ల వద్ద ఉన్న సిక్కు పురుషులను చుట్టుముట్టారు. 37 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని ఒకచోట చేర్చి అతి సమీపం నుంచి కాల్చి చంపారు. 35 మంది సిక్కులు అక్కడికక్కడే మరణించగా ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. జమ్ముకశ్మీర్‌లో ఏళ్లుగా కొనసాగుతున్న ఉగ్ర దాడుల్లో ప్రత్యేకంగా సిక్కు వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఇదే తొలిసారి.

# జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

శ్రీనగర్: కశ్మీర్ లోయలో ఉగ్రదాడి ఘటన వేళ బారాముల్లాలో తాజాగా ఎన్‌కౌంటర్ జరిగింది. భారత సైన్యం జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు సమాచారం. ఈ క్రమంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సైన్యం ప్రకటించింది. వివరాల ప్రకారం.. బారాముల్లలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. భారత సరిహద్దుల నుంచి చొరబాటుకు యత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం హతమార్చింది. ఈ సందర్భంగా ఉగ్రవాదుల నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సైన్యం ప్రకటించింది. దీంతో, యూరి సెక్టార్‌లో కూంబింగ్ కొనసాగుతోంది.



**THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE**
**GREATER MUMBAI REGION, MUMBAI.**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE OF INQUIRY**

Change Report No.: **ACC/ HO/ 406/ 2025**
Filed by: **Pramod Suryakant Hatkar**
In the matter of: **"WORLD RENEWAL SPIRITUAL TRUST"**
**P.T.R. NO. E-3874 (BOM)**

To,
All concerned having interest: -

WHEREAS THE applicant of the above trust has filed a Change Report under section 22 of the Maharashtra Public Trusts Act, 1950 for bringing the below described property on the record of the above-named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- HO, Maharashtra State, Mumbai viz.

1) Whether this property is the property of the Trust? and could be registered in the name of the above Trust?

**DESCRIPTION OF PROPERTIES**

**Immovable Property:**

All that piece and parcel of open plot gifted by Mr. Aravind M. Kamath situated at Plot No. 1222, in Survey Nos. 215,216,217 & 218 admeasuring 200 sq.yards or 167.2 sq.mtrs. situated at Chowdarguda village, Narkuda, G.P. Shamshabad mandal, Ranga Reddy Dist., State Telangana.

Bounded on four sides as follows:
East: Plot No.1197 West: Layout Road
South: Plot No.1221 North: Plot No.1223

Estimated Value of the gifted property is Rs. 20,000- (Twenty Thousand only) on which Stamp duty and registration charges are paid.

This is to call upon you to submit your objection, if any, at the above office address within 30 days from the date of publication of this notice. If no objections are received within the stipulated time, then further inquiry would be completed and necessary orders will be passed.

Given under my hand and seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai, Region Mumbai.

This **17th** day of the month of **April 2025.**

Seal

Sd/-
**(I/C) Superintendent - (J),**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

## 6 గంటల్లో 3,300 మంది..

**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనతో వణికిపోయిన పర్యటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలి" అని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**ఇంటెలిజెన్స్ 'హాట్‌సమ్మర్' హెచ్చరికలను పెడచెవిన పెట్టారా..!**

పర్యటకులు వీడుతుంటే బాధగా ఉంది: ఒమర్ అబ్దుల్లా

మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. "కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోంది. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం" అని సీఎం వెల్లడించారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది.

## కర్ణాటక సీఎంను, డిప్యూటీ సీఎంను చంపేస్తాం.. సిద్ధూ, డీకేలకు బెదిరింపు మెయిల్స్..!



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను హతమారుస్తామని బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. సీఎం, డిప్యూటీ సీఎంలను దారుణంగా హత్య చేస్తామని ఓ దుండగుడు ఈ మెయిల్‌లో బెదిరింపు సందేశం పంపాడు. కర్ణాటక విధానసౌధ పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించనందున అతడిని కూడా హత్య చేస్తానని మెయిల్‌లో ఆగంతకుడు పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సింధార్ రాజపుత్ అనే వ్యక్తి పేరిట మెయిల్ వచ్చినట్లు గుర్తించామని, తదుపరి విచారణ కొనసాగుతోందని అన్నారు. త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బెదిరింపు మెయిల్ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నివాసాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశామని చెప్పారు.

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు



**న్యూఢిల్లీ:** ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్‌గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## ఉగ్ర రక్కసిపై గళమెత్తిన కశ్మీర్.. ఆరేళ్లలో తొలిసారి బంద్!

**ఇంటర్నెట్ డెస్క్:** ఉగ్ర రక్కసికి జమ్మూ కశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. తాజా ఘటనతో కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారని అన్నారు. అటు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది.

**ఆరేళ్లలో తొలిసారి..**

రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కశ్మీర్‌లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**పహల్గాం ఉగ్ర దాడి.. పాక్ ఆర్మీ చీఫ్ ఉసిగొల్పారా..?**

"ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకూడదు. కశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గం పేరుతో ఇలాంటివి మరోసారి జరగకూడదు. అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం" అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి మీడియాతో పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక పండ్ల వ్యాపారి జీఎం బాండే పేర్కొన్నాడు. కశ్మీరీ ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నాడు. అయితే, కశ్మీరీ సమాజాన్ని కించపరచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తాము మద్దుతు ఇస్తామన్నారు.

**ప్రపంచానికి సందేశం చాటేందుకే..**

ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో నిరసనలు చేపట్టారు. ఉగ్ర చర్యకు వ్యతిరేకంగా దక్షిణ కశ్మీర్‌లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్‌బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇదే విధంగా స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని స్థానిక సామాజిక కార్యకర్త తౌసీఫ్ అహ్మద్ పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు జమ్మూ కశ్మీర్ ప్రజల మేలు కోరే వారు కాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, శ్రీనగర్ ఎంపీ అగా సయ్యద్ రుహుల్లా మెహ్‌దీ పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామన్నారు. రాంబన్ జిల్లాలోనూ నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. ఈ పట్టణ చరిత్రలో తొలిసారిగా హిందూ, ముస్లిం వర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం గమనార్హం.

# కూటమి పాలనలో స్కీమ్‌లు కాదు.. స్కామ్‌లు పెరిగాయి

-మొదటిపేజీ తరువాయి

మార్గాని భరత్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఉర్సా కంపెనీ ద్వారా వేల కోట్ల రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేస్తోంది కూటమి ప్రభుత్వం. ఇది అధికార దుర్వినియోగం కాదా?. నీతి నిజాయితీలకు మారుపేరైన ఐపీఎస్ అధికారి సీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టు చేయటం దారుణం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది. జిందాల్ లాంటి సంస్థలను అవమానపరుస్తుంది. దావోస్ వెళ్ళిన చంద్రబాబు ఒక్క రూపాయి అయినా ఎంఓయూ చేసుకోగలిగారా?.

ఉర్సా భూముల స్కామ్ నుండి ప్రజలను డైవర్ట్ చేయటానికి మాజీ ఏపీఎస్ ఆఫీసర్ సిఎస్సార్ ఆంజనేయులును అరెస్టు చేశారు. చంద్రబాబు చెప్పారు కదా అని అధికారులు ఆలోచించకుండా అరెస్టులకు పాల్పడితే కచ్చితంగా భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చంద్రబాబు ఒక్క ప్రభుత్వం మెడికల్ కాలేజ్ కూడా రాష్ట్రానికి తీసుకురాలేదు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ధారాదత్తం చేయడం ఏమిటి?.

రాజమండ్రిలో అవినీతి జరగకుండా కాపాడే ప్రయత్నం



చేస్తున్నాను. నగరంలో అధికార పార్టీ నేతలు భూములను కబ్జా చేసే ప్రయత్నాలు అడ్డుకుంటాం. బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల వద్ద అనధికార పర్మిట్ రూములు విషయంలో కచ్చితంగా ఆందోళన చేస్తాం. రాజమండ్రిలో మెజారిటీ రావడానికి నీ గొప్పతనం నీ కుటుంబం గొప్పతనం కాదు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు రాజకీయ భిక్ష పెట్టింది వైఎస్ జగన్. వైఎస్సార్‌సీపీ రాజకీయ భిక్ష పెట్టంది. బొల్లినేనిలో మృతి చెందిన యువతికి ప్రభుత్వం తరపున ఇప్పటివరకూ ఎటువంటి సహాయం అందించలేదు. ఈవీఎం ఎమ్మెల్యేకు ఇంగ్లీషే రాదనుకున్నాను.. తెలుగు కూడా సరిగ్గా రాదని అర్థమైంది.. పుట్టినరోజుకి నివాళులర్పించడమేమిటి?. మాల వేసుకుని ఎమ్మెల్యే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. ప్రజా సంబంధాల వ్యవహారాలు సోషల్ మీడియాలో వస్తే కచ్చితంగా స్పందించాలి.

**కూటమి పాలనలో స్కీమ్ లు కాదు.. స్కామ్‌లు పెరిగాయి**

ప్రైవేట్ ఆసుపత్రిల్లో ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం జరుగుతుందా?. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేపడుతూ.. స్కాంను గత ప్రభుత్వానికి అంటకట్టడం దారుణం. చంద్రబాబు సమయంలోనే కొత్త డిస్టరీలకు అనుమతులు వచ్చాయి. లిక్కర్ వ్యవహారంతో సంబంధంలేని మిషన్ రెడ్డిని ఎందుకు లాగుతున్నారు. ఇవి కేవలం ప్రభుత్వం అనుసరిస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే. ఉర్సా భూముల కుంభకోణాన్ని డైవర్ట్ చేయడానికి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రముఖులను ప్రభుత్వం అరెస్టు చేసే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి' అని హెచ్చరించారు.

# కేశినేని బ్రదర్స్ మధ్య వార్

**విజయవాడ :** బెజవాడ రాజకీయాలు మళ్లీ హీటెక్కాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య మళ్లీ ట్వీట్ల యుద్ధం మొదలయింది. విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ కంపెనీకి భూములను కేటాయించడంపై కేశినేని అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఉర్సా క్లస్టర్ కంపెనీకి ఒక విశ్వసనీయత లేదని, 2025లో స్థాపించిన సంస్థ కావడంతో దానికి అతి తక్కువ ధరకు భూములను కేటాయించడంపై కేశినేని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిపారు. ఈ సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని కూడా కేశినేని నాని కోరారు. దీనిపై అనేక విమర్శలు కూడా వెల్లువెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు... విశాఖపట్నంలో అతి తక్కువ ధరకు ఉర్సా క్లస్టర్ కంపెనీకి అరవై ఎకరాలు కేటాయించడం ఇప్పటికే విమర్శలకు తావిచ్చింది. ఊరూ పేరులేని సంస్థకు అంత విలువైన భూములను ఎలా అప్పగిస్తారని జాతీయ మీడియాలో సయితం కథనాలు ప్రసారమయ్యాయి. 2025లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత స్థాపించిన పరిశ్రమకు అంత పెద్ద సంఖ్యలో భూముల ఎలా కేటాయిస్తారన్న ప్రశ్నలు బాగా వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేశినేని నాని ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. 2024లో తనకు సీటు దక్కకపోవడంతో కేశినేని నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి పోటీ చేసినా విజయవాడ పార్లమెంటు ప్రజలు మూడో సారి ఆదరించలేదు దీంతో మళ్లీ కేశినేని నాని చంద్రబాబుకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యలోనే ఆయన బర్త్ డే కి నిన్న ట్వీట్ చేసి నేడు మరో





ట్వీట్ తో ఆయన సోదరుడు ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని పితూరీలు చెప్పేందుకు సిద్ధమయ్యారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిలు అన్నదమ్ములయినప్పటికీ ఇద్దరి మధ్య ఆస్తుల వివాదాలతో పాటు రాజకీయ వైరుధ్యాలు ఉండటంతోనే ఈ ట్వీట్ వార్ స్టార్ట్ చేశారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. ఉర్సా క్లస్టర్ సంస్థ కేశినేని చిన్నికి చెందిందని, దానికి అంత పెద్ద సంఖ్యలో భూములు కేటాయించడాన్ని కేశినాని నాని తప్పు పట్టడం ఇప్పుడు బెజవాడ పాలిటిక్స్ లో హీట్ ను రాజేసినట్లయింది. కేశినేని చిన్నికి సంబంధించిన సంస్థ కాబట్టే తక్కువ ధరకు అరవై ఎకరాల విలువైన భూములను కేటాయించారన్న అర్థం వచ్చే రీతిలో కేశినేని నాని ట్వీట్ చేయడం టీడీపీ నేతల ఆగ్రహానికి గురి చేసింది. అయితే దీనిపై బుద్ధా వెంకన్న మినహా ఎవరూ స్పందించకపోయినా కేశినేని నాని మరోసారి తన సోదరుడు చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఈ ట్వీట్ చేశారంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. నారా లోకేశ్ పేరును కూడా కేశినేని చిన్ని మద్యం, ఇసుక వంటి కేసుల్లో బయటకు తెస్తున్నారని కూడా కేశినేని నాని ట్వీట్ చేయడం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే కాదు.. కూటమి పార్టీల్లోనూ చర్చనీయాంశమైంది. మరోసారి బ్రదర్స్ మధ్య వార్ మళ్లీ మొదలయినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు

# అనంత వైసీపీలో వర్గపోరు

**అనంతపురం :** అనంతపురం ఉమ్మడి జిల్లాలో పెనుగొండ తెలుగుదేశం పార్టీకి అత్యంత పట్టున్న నియోజకవర్గం. అలాంటి చోట 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన సమయం లోనే పెనుకొండ లో కూడా మొట్టమొదటి సారి వైసిపి బోణీ కొట్టింది. దీంతో సరాసరి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయనకీ సైతం జగన్ రెడ్డి మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. ఇక్కడి వరకు అంతా సవ్యంగానే జరిగింది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచిందన్న చందంగా జగన్ రెడ్డి చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. అనంతరం 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ కాదని అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్‌నుకు చాన్స్ ఇచ్చారు. పెనుగొండ నియోజకవర్గం బీసీకి ( కురుబ ) కంచుకోట అలాంటి నియోజకవర్గంలో ఎప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తూ వచ్చింది. వైయస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుంచి కూడా జగన్మోహన్ రెడ్డికి వెన్నంటే ఉంటూ వస్తున్న కృప శంకర్ నారాయణ కు 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి జగన్ బరిలో నిలిపాడు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి కే పార్థసారథి పై శంకర్ నారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అనంతరం శంకర్ నారాయణ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవిని కూడా కేటాయించారు. 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ ను అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా బరిలోకి దింపి అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ను పెనుగొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కానీ ఆమె పరాజయం పాలయ్యారు. 2024 ఎన్నికల ఓటమి అనంతరం వైయస్సార్సీపీలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. బలమైన అభ్యర్థి శంకర్ నారాయణ కాదని ఉషాశ్రీ చరణ్ కు టికెట్ కేటాయించినప్పటి నుంచి కూడా పెనుగొండ నియోజకవర్గం లో వర్గ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిను మార్చాలన్న ప్రతిపాదన జగన్ వరకు వెళ్లినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఉషశ్రీ చరణ్ శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షురాలుగా కూడా కొనసాగుతున్నారు. పెనుగొండ నుంచి పరిటాల రవీంద్ర



మూడు సార్లు వరుసగా విజయం సాధించారు. ఆయన హత్య తర్వాత రవి భార్య పరిటాల సునీత ఒక్కసారి పెనుగొండ నుంచి గెలుపొందారు. మొత్తంగా ఇప్పటివరకు 8 సార్లు పెనుగొండ నుంచి టీడిపి విజయం సాధించింది. ఉషాశ్రీచరణ్‌ను పెనుగొండకు మార్చిన జగన్ 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి శంకర నారాయణ వైసీపీ నుంచి గెలుపొందారు. ఆ తర్వాత పరిణామాలు మారిపోయాయి. అనంతపురం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన శంకరనారాయణ.. తిరిగి పెనుకొండ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ పదవి ఆశిస్తూ పావులు కదుపుతున్నారణ. మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారంట. పార్టీ అధ్యక్షుడు జగన్, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్చార్జ్ పదవి శంకర్ నారాయణకే ఇవ్వాలని పెనుగొండ సెగ్మెంట్ పరిధిలోని మండలాల నేతలు వత్తిడి తెస్తున్నారు. ఉష శ్రీ చరణ్ హైకమాండ్ దగ్గర తన పలుకుబడిని ఉపయోగించి పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ శంకరనారాయణ వర్గీయుల్ని కొందర్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. దాంతో పెనుగొండలో వారద్దరి మధ్య పరిస్థితి ఉప్పునిప్పులా తయారైందంటున్నారు . ఎప్పుడో వచ్చే ఎన్నికల కోసం వారిద్దరు అలా కుస్తీ పడుతుంటే.. ఇటీవల వారిద్దరికి పోటీగా మూడో వ్యక్తి సీన్లోకి వచ్చి ఇన్చార్జ్ పదవి కోసం పోటీ పడుతున్నారంట. ఉషాశ్రీ, శంకరనారాయణలను పెనుగొండ వైసీపీలో సైడ్ చేయడానికి శిల్పా అనే కొత్త నాయకురాలు ప్రయత్నిస్తున్నారనీ టాక్ నడుస్తోంది. ఇప్పటికే పెనుగొండ లో ఇద్దరు మాజీ మంత్రులు శంకర్ నారాయణ , ఉష శ్రీ చరణ్ లు రెండు వర్గాలుగా వైసీపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్చార్జ్‌గా ఉష శ్రీ చరణ్ ఏమాత్రం ప్రభావం చూపించలేకపోతున్నారని పార్టీ క్యాడర్ ఆరోపణలు గుప్పిస్తోంది.. ఈ క్రమంలో పెనుగొండ నియోజకవర్గం వైసీపీలో వర్గ విభేదాలను పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా పరిష్కారం చూపుతాడో వేచి చూడాల్సి ఉంది.

## టెన్త్‌లో పూలే గురుకుల విద్యార్థుల హవా

-మొదటిపేజీ తరువాయి

పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంజేపీ స్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదుకాకపోవడం మరో విశేషం. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 95 శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95 శాతం మేర ఫలితాలు సాధించడం విశేషం. టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్లు ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లో వంద శాతం పలితాలు రావడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు.

## భూమి మీద ఎక్కడున్నా వాళ్లను వదిలిపెట్టను

-మొదటిపేజీ తరువాయి

చేస్తామన్నారు. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదని.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని అని అన్నారు. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదన్నారు. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టబోమని తేల్చి చెప్పారు.

**వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు..**

ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఏపీ టెన్త్ ఫలితాలు.. బాలికలదే పైచేయి

-మొదటిపేజీ తరువాయి

93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. కాకినాడ విద్యార్థినికి 600/600 మార్కులు కాకినాడ నగరంలోని భాష్యం పాఠశాలకు చెందిన నేహాంజని అనే బాలికకు 600/600 మార్కులు వచ్చాయి. మరోవైపు ఎలమంచిలి శ్రీచైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనీష అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 598 మార్కులు వచ్చాయి. ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రిక ఈ ఘనత సాధించింది.

## తియ్యని పండ్ల వెనుక చేదు నిజాలు.

**విజయవాడ :** నూజివీడు.. మామిడి పండ్లకు కేరాఫ్ అడ్రస్. నూజివీడు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల్లో మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ కాయలు కోయకముందే వ్యాపారులు రైతులతో ఒప్పందం చేసుకొని తోటలను కొనుగోలు చేస్తారు. ఆ పంట వరకు డబ్బులు చెల్లించి.. కోత మొదలు పెడతారు. దీంతో రైతులకు పండ్లతో సంబంధం ఉండదు. కేవలం పండించడమే వారి బాధ్యత.ఇదంతా ఎలా ఉన్నా.. అసలు సమస్య అక్కడే మొదలవుతోంది. వ్యాపారులకు విక్రయించని రైతులు.. పండ్ల పండాక కోసి.. మార్కెట్లకు తరలిస్తారు. కానీ.. వ్యాపారులు కొనుగోలు చేసిన తోటల్లో.. పండ్లు పూర్తిగా పండకముందే.. కోస్తున్నారు. వాటికి రసాయనాలు పూసి.. తొందరగా పక్వానికి వచ్చేలా చేస్తున్నారు. ఇలా చేయడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని ఇతర పట్టణాలు, నగరాలకు తరలించి విక్రయిస్తున్నారు.రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు బారినపడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా.. క్యాన్సర్, అల్సర్, లివర్, కిడ్నీ, జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు.. నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి.2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం.. ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే కొంత వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. మేలిమి పండులా కనిపించేందుకు వ్యాపారులు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు ఇష్టానుసారంగా వాడుతున్నారు.'కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్పటం వంటి సమస్యలు వస్తాయి. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలి. కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడం మంచిది' అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## జోరుగా బెట్టింగ్...

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసింది. ఎంతోమంది యువత ఆయుష్షును అర్ధాంతరంగా ముగిసేలా చేసింది. ఇక ఏపీలోని చాలా బార్‌లలో రోజూ బెట్టింగ్ నడుస్తుంది. ప్రతీదగ్గర స్క్రీన్‌లు వేసి బెట్టింగ్‌లు జోరుగా నడిపిస్తున్నారు. దీంట్లో ప్రజా ప్రతినిధులకు కూడా వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే వాళ్లవే బార్లు, వాళ్లవే బెట్టింగులు అని తెలుస్తోంది. ఉదాహరణకు ఏలూరులో రైల్వే స్టేషన్ సమీపంలో ఓ బార్ ఉంది. ఓపెన్ ఎయిర్ స్క్రీన్ ఏర్పాటు చేసి.. జోరుగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది.దీనిపై ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేసింది. ఫలితంగా ఆన్ లైన్ బెట్టింగ్ కాస్త తగ్గింది. కానీ.. ఇన్నాళ్లు బెట్టింగ్ దోపిడీకి పాల్పడ్డ ముఠాలు ఇప్పుడు కొత్త దారిని ఎంచుకున్నాయి.ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆన్ లైన్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంది. దీంతో బుకీలు రూట్ మార్చి.. మళ్లీ పాత పద్ధతిని ఎంచుకున్నారు. ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ-తెలంగాణ సరిహద్దు పట్టణాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం, వైరా ప్రాంతాల్లో గుట్టుగా బుకీలు దందా సాగిస్తున్నారు.ఇటు నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా జోరుగా సాగుతోందని తెలుస్తోంది. ఈ ప్రాంతాలకు అటు ఏపీ నుంచి ఇటు తెలంగాణ నుంచి బెట్టింగ్ రాయుళు వస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా బార్లు, చాయ్ కేఫ్‌లు, రెస్టారెంట్లు, లాడ్జీలు ఆఫ్ లైన్ బెట్టింగ్‌కు వేదికలయ్యాయి. చాలా రోజులుగా పోలీసులు ఈ ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై ఫోకస్ పెట్టడం లేదు. దీంతో బుకీలు రెచ్చిపోతున్నారు.ఆఫ్ లైన్ బెట్టింగ్ స్పాట్‌కు తక్కువ మంది వెళ్తున్నారు. అక్కడ ఉన్న బుకీలు, బ్రోకర్లు అమాయకులకు ఫోన్లు చేసి బెట్టింగ్ పెట్టేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఈ విష సంస్కృతి మారుమూల పల్లెలకూ పాకింది. నెలకు రూ.10 వేలు సంపాందించే వారు కూడా క్రికెట్ బెట్టింగ్‌కు బానిసలవుతున్నారు. బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్, వికెట్ టు వికెట్.. ఇలా రకరకాలుగా బెట్టింగ్ నడుస్తోంది. ఇప్పటికే ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని చెప్పలేని తిప్పలు పడుతున్నారు.ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అనధికారిక వ్యక్తులు లేదా సంస్థలు బెట్టింగ్ నిర్వహిస్తే, మీ డబ్బును కోల్పోయే ప్రమాదం ఉంది. గెలిచినప్పటికీ, వారు చెల్లించకపోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఎంత మొత్తం బెట్ వేస్తున్నారో ట్రాక్ చేయడం కష్టం.


## సంపాదకీయం

# దండకారణ్యంలో ఆగని హత్యాకాండ

'హింస ద్వారా హింసను ఎప్పటికీ ఆపలేరు. ప్రేమ ద్వారా మాత్రమే హింసను జయించగలం. ఇది శాశ్వతమైన సత్యం' అని బుద్ధుడు అన్నారు. 'ప్రజలే అసలైన హీరోలు, అయితే వారిని అణచివేస్తే తిరుగుబాటు తప్పదు' అని మావో అన్నారు. ఇద్దరి మాటలూ అహింస, ప్రేమ, శాంతి మార్గమే మానవ మనుగడకు అనుసరణీయమని చెబుతున్నాయి. ఆది వాసీల జల్, జంగల్, జమీన్, ఇజ్జత్‌ల కోసం మావోయిస్టులు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అత్యంత దారుణంగా అణచివేస్తోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో అది సాగిస్తున్న సైనిక చర్యతో దండకారణ్యం అగ్నిగుండంలా రగులుతోంది. ఎన్‌కౌంటర్లు, వాయుసేన దాడులతో ఈ ప్రాంతాన్ని మరింత రక్తసిక్తం చేస్తోంది. చత్తీస్‌గఢ్‌తో మొదలై మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు విస్తరించిన ఈ దుర్మార్గపు యుద్ధం అమాయక ఆదివాసీల జీవితాలను బలిగొంటోంది. సొంత ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వం ఏం సాధిస్తుంది? ఇది కేవలం దూకుడు, ఆత్మరక్షణ శక్తుల మధ్య పోరాటం కాదు. ఇది భారత ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల విధానాలను రుద్దడానికి సాగిస్తున్న ఏకపక్ష యుద్ధం. ఈ హింసాత్మక వాతావరణంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి శాంతి చర్చలే ఏకైక మార్గమని మావోయిస్టులు చేస్తున్న ప్రకటన వారి చిత్తశుద్ధికి నిదర్శనం. సాయుధ పోరాటం కంటే ఇతర శాంతియుత మార్గాల్లోనూ ప్రజల ప్రయోజనాలను సాధించవచ్చని వారు విశ్వసిస్తున్నారు.బుద్ధుడు, మావో ఆలోచనా విధానాలను పాటిస్తున్నారు. ఒకవైపు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చర్చలకు ముందుగానే మావోయిస్టులు లొంగిపోవాలనే షరతు విధించడం అత్యంత హాస్యాస్పదమైన విషయం. ప్రభుత్వం ముందుగా చర్చలకు వచ్చి మిగిలిన అంశాలను తేల్చాక కదా లొంగిపోవాలనే డిమాండ్ పెట్టేది. ఈ పోరాటంలో భారత ప్రభుత్వం సామాన్య ప్రజలను నేరుగా లక్ష్యంగా చేసుకుంటోందని మావోయిస్టులు అంటున్నారు. పైకి ఇది మావోయిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్నట్టు చిత్రీకరిస్తున్నా 'ఆపరేషన్ కగార్' కారణంగా చనిపోతున్న వారిలో దాదాపు ముప్పావు వంతు మావోయిస్టులు కాని, నిరాయుధులైన పౌరులేనని వారు వాదిస్తున్నారు. మధ్య భారతదేశంలో సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే భారత ప్రభుత్వం ఈ యుద్ధాన్ని ప్రారంభించిందని శాంతి చర్చల కమిటీ కూడా తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీలను తుడిచిపెట్టి, భారతదేశాన్ని ఆదివాసీ– ముక్త దేశంగా మార్చడమే ప్రభుత్వ అసలు లక్ష్యమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది బలగాలు, వందలాది సైనిక శిబిరాల మధ్య నలిగిపోతున్న ఆదివాసీల జీవితాలు క్షణక్షణం ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తమ దండకారణ్య కమిటీ చేసిన ప్రతిపాదనలను చత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి పంపింది. చత్తీస్‌గఢ్‌తో పాటు మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కూడా వెంటనే శాంతి చర్చలకు రావాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. 'అణచివేతకు గురైన ప్రజలు, అణగారిన వర్గాలు, అణచివేతకు గురైన జాతీయతలకు వ్యతిరేకంగా 'కగార్' యుద్ధం జరుగుతోంది' అని మావోయిస్టులు కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేస్తున్నారు. ఇది కేవలం మావోయిస్టులకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదం కాదు. జనవరి 2024 నుంచి 'ఆపరేషన్ కగార్' పేరుతో కొనసాగుతున్న ఈ మారణహోమంలో ఇప్పటివరకు 400 మందికి పైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మానవ విధ్వంసానికి వ్యతిరేకంగా దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగానూ గళాలు వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో సైతం భారతదేశంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘన తీవ్రంగా చర్చకు వచ్చింది. ఈ దారుణమైన యుద్ధంలో భారత ప్రభుత్వం కేవలం తన సైనిక బలగాలనే కాకుండా ఆదివాసీ యువతను సైతం నియమించి, వారిచేత ఇతర ఆదివాసీలను చంపిస్తోంది. బలవంతంగా లొంగిపోయిన నక్సలైట్లను కూడా ప్రభుత్వ అణచివేత వ్యూహంలో భాగంగా ఉపయోగించే ప్రమాదం ఉంది. ఇది ఆ ప్రాంతంలో అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోంది. గత ఏడాది ప్రధాని నరేంద్ర మోడీ ఆస్ట్రియా పర్యటన సందర్భంగా వియన్నాలో జరిగిన కమ్యూనిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ బుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదని ప్రపంచానికి గర్వంగా చెప్పగలమని అన్నారు. అంతేకాదు భారతదేశం ఎప్పుడూ శాంతి గురించి మాట్లాడుతుందన్నారు. మరి ఆయన ప్రభుత్వం దేశంలో చేస్తున్నదేమిటని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. సొంత ప్రజలను సొంత ప్రజలపైనే ఉసిగొల్పుతున్న ప్రభుత్వ దుర్మార్గపు చర్య ఇది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ తక్షణమే కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు రావాలని ప్రభుత్వానికి, మావోయిస్టులకు విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సానుకూలంగా స్పందించింది. ప్రజల ప్రయోజనాలను కేవలం సాయుధపోరాటం ద్వారానే కాకుండా ఇతర శాంతియుత మార్గాల్లోనూ సాధించవచ్చని వారు స్పష్టం చేశారు. తీవ్రమైన పోరాటంలో చిక్కుకున్నా మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉండడం వారి రాజకీయ పరిణతిని, ప్రజలపట్ల వారికున్న నిబద్ధతను తెలుపుతోంది. కేవలం ఆదివాసీల గురించే కాకుండా ఆదివాసీయేతర ప్రజల ప్రయోజనాల గురించి కూడా వారు ఆలోచిస్తున్నారు. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడితే, పాలకుల అభివృద్ధి నమూనా తెచ్చిన మారణహోమం, రాజ్యాంగ పాలనలో నెలకొన్న సామాజిక, సాంస్కృతిక ఆందోళనల గురించి కూడా చర్చించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. మతపరమైన మైనారిటీలపై జరుగుతున్న వివక్ష, ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజల సాంస్కృతిక సంప్రదాయాల రక్షణ గురించి వారు గళం విప్పుతున్నారు. పౌరుల ప్రాణాలకు అత్యంత విలువనిస్తూ, మావోయిస్టులు శాంతి చర్చలకు సుముఖత వ్యక్తంచేయడం వారి మానవత్వాన్ని చాటుతోంది. ఆరు రాష్ట్రాల్లో భీకర యుద్ధం కొనసాగుతున్నా, పౌర సమాజం హృదయపూర్వక పిలుపునకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ వెంటనే స్పందించడం గమనార్హం. చర్చలతో తమకు లాభం చేకూరుతుందా లేదా అనే స్వార్థపూరిత ఆలోచనను పక్కనబెట్టి, శాంతి ప్రతిపాదన వచ్చినప్పుడల్లా మావోయిస్టులు సానుకూలంగా స్పందించడం వారి చిత్తశుద్ధిని, ప్రజల పట్ల వారికున్న బాధ్యతను తెలుపుతోంది.

# దార్శనికుడు శేఖర్ బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 – ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్‌లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి. చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్రభారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహాతి (తిరుపతి), హనుమంతరాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వ మంగళుడిగా, భవానీ శంకరుడిగా,బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి– పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో



'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు. న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘీక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సౌర్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో–విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాథ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# సినిమా పుస్తకంలో అరుదైన సంతకం ఏడిద

ఏడిద నాగేశ్వరరావు (ఏప్రిల్ 24, 1934 – అక్టోబరు 4, 2015) ప్రముఖ తెలుగు సినిమా నిర్మాతలలో ఒకరు. సమున్నత ఆశయాలతో అరుదైన చిత్ర నిర్మాణాలను చేసి తెలుగు చిత్ర సీమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించి, ప్రత్యేక గుర్తింపు పొందారు. సినీ పుస్తకంలో ఒక చెరగని సంతకంగా మిగిలి పోయారు.ఆయన నిర్మించిన సినిమాలు తక్కువే... అయితేనేం అన్నీ ఆణి ముత్యాలే. చిరకాలం ప్రజల హృదయాలలో నిలిచి పోయేవే. ఆయన నిర్మించిన చిత్రాలన్నీ జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకోవడం విశేషం. సుమారు 30 సినిమాల్లో నటించారు. వంద చిత్రాలకి పైగా డబ్బింగ్? చెప్పారు.పాఠశాల జీవితంలో ముఖానికి రంగు పులుముకుని, అమ్మాయి వేషంలో నట జీవితం ప్రారంభించి, తర్వాతి కాలంలో సినీరంగం లోకి అడుగుపెట్టి, నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా, నిర్మాతగా ఎదిగిన క్రమం ఆయన అసమాన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. అయన తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శిగా సేవలందించారు. నంది పురస్కారాల కమిటీ అధ్యక్షుడిగా, జాతీయ పురస్కారాల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అనే సంస్థ ద్వారా కొన్ని గొప్ప ఆశయాలతో, ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే తెలుగు సినిమాలను నిర్మించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, భారత ప్రభుత్వాల నుండి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. ఏడిద నాగేశ్వరరావు తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేటలో సత్తిరాజు నాయుడు, పాపలక్ష్మి దంపతులకు 1934, ఏప్రిల్ 24 న జన్మించారు. కాకినాడ మెటలారిన్ హైస్కూల్‌లో ఫిఫ్త్ ఫారమ్ చదువుతుండగా స్కూల్ వార్షికోత్సవంలో లోభి నాటకంలో తొలిసారిగా ఏడిద అమ్మాయి వేషం వేశారు. దానికి సిల్వర్ మెడల్‌ను కూడా అందుకున్నారు. ఆ నటనకు రజత పతకం సాధించిన ఉత్సాహంతో 'విశ్వభారతి, 'పరివర్తన', 'ఓటు నీకే'వంటి నాటకాల్లో నటించి మరిన్ని బహుమతులు పొందారు. ఆ తర్వాత విజయ నగరంలో ఇంటర్‌మీడియట్ చదువుతుండగా 'కవిరాజు మెమోరియల్ క్లబ్'లో కొన్ని నాటకాలు వేశారు. పిఠాపురం రాజాస్ కాలేజీలో బి.ఎ. ఎకనామిక్స్‌లో చేరిన నాగేశ్వర రావుకు అక్కడే దర్శకనిర్మాత వి.బి.రాజేంద్రప్రసాద్ పరిచయ మయ్యారు. వి.బి.రాజేంద్ర ప్రసాద్, నటులు హరనాథ్, మాడా, కె.కె.శర్మ, వడ్డాది సూర్యనారాయణ మూర్తిలతో కలిసి కళాప్రపూర్ణ రాఘవ కళాసమితి నాటక సంస్థను ప్రారంభించి ఇన్‌స్పెక్టర్ జనరల్ వంటి పలు నాటకాలు ప్రదర్శించి నటించారు. 26 ఏళ్ళ వయసులో నాగేశ్వరరావు 'కప్పలు' నాటకంలో వృద్ధ పాత్ర పోషించి మెప్పించి నందుకు గానూ ఆయనకు పరిషత్ పోటీలలో బెస్ట్ యాక్టర్ అవార్డు వచ్చింది. తన స్నేహితుడు, నిర్మాత వి.బి.రాజేందప్రసాద్? నుంచి 'అన్నపూర్ణ'లో నటించాలని పిలుపు రావడంతో మద్రాస్? వెళ్లారు. కాని, ఆ వేషం దక్కలేదు. డబ్బింగ్? కళాకారుడిగా ప్రయత్నాలు ప్రారంభించారు. 'పార్వతీ కళ్యాణం' లోని శివుడి పాత్రకి డబ్బింగ్? చెప్పి తొలి సంపాదనగా రూ.500 పొందారు. ఆ తర్వాత నటుడిగా కూడా అవకాశాలు సొంతం చేసుకొన్నారు. నిర్మాత కాక ముందు ఆయన నటుడిగా సినీ ప్రస్థానాన్ని ఆరంభించారు. రణభేరి, నేరము శిక్ష, బంగారు బాబు, మానవుడు దానవుడు, చిన్ననాటి స్నేహితులు తదితర చిత్రాల్లో నటించారు. 1962 నుంచి 1974 మధ్య కాలంలో సుమారు 30 సినిమాల్లో నటించారు. వంద చిత్రాలకి పైగా డబ్బింగ్? చెప్పారు. ఆ తర్వాత కాకినాడకి చెందిన భాస్కరరెడ్డి, రామకృష్ణారెడ్డి, లచ్చిరెడ్డి, వీర్రాజులతో కలిసి 'వెంకటేశ్వర కల్యాణం'అనే చిత్రాన్ని తెలుగులోకి అనువదించారు. ఆ సినిమాకి లాభాలు రావడంతో ఆ నలుగురూ కలిసి గీతాకృష్ణ కంబైన్స్ అనే సంస్థను ప్రారంభించి నిర్మాణ సారథ్య బాధ్యతలను ఏడిద నాగేశ్వరరావుకే అప్పగించారు. 'నేరము శిక్ష'లో నటించడంతో ఆ చిత్ర దర్శకుడు కె. విశ్వనాథ్తో పరిచయం ఏర్పడింది. ఆయనతో సిరి సిరి మువ్వ సినిమాను నిర్మించారు. అది విజయం సాధించింది. తర్వాత తన బంధువులతో కలిసి పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ స్థాపించారు. తొలి ప్రయత్నంగా కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో తాయారమ్మ బంగారయ్యను నిర్మించారు. అందులో చిరంజీవి ప్రతినాయక ఛాయలున్న ఓ చిన్న పాత్రని పోషించారు. ఆ సినిమా విజయం సాధించడంతో పాటు తమిళం, హిందీ భాషల్లోనూ రీమేక్? అయ్యింది. నిర్మాణ సారథిగా ఒక విజయాన్ని, నిర్మాతగా మరో విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. మూడో సినిమా కోసం మళ్లీ కె.విశ్వనాథ్?ని సంప్రదించి శంకరాభరణం నిర్మించారు. ఇక ఆ చిత్రం తర్వాత వెనుదిరిగి చూసుకొనే అవకాశం రాలేదు. సీతాకోక చిలుక, స్వాతిముత్యం, సితార చిత్రాలకి వివిధ విభాగాల్లో జాతీయ పురస్కారాలు లభించాయి. 'స్వాతిముత్యం' తెలుగు నుంచి ఆస్కార్? నామినేషన్లకు ఎంపికైంది. చాలా సినిమాలకు వివిధ విభాగాల్లో నంది పురస్కారాలు వరించాయి. చివరిగా 'ఆపద్బాంధవుడు'చిత్రాన్ని నిర్మించారు ఏడిద నాగేశ్వరరావు. 2013, ఏప్రిల్ 11 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉగాది పురస్కారం అందుకున్నారు. కళా సాగర్ వారు దశాబ్ధపు ఉత్తమ నిర్మాత గా అవార్డునిచ్చి సత్కరించారు. సంగం అకాడమీ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డ్, సంతోషం– లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు నిచ్చి గౌరవించాయి. ఏడిద నిర్మించిన 9 సినిమాల్లో అత్యధిక చిత్రాలు కె.విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కడం విశేషం. పలు చిత్రాలు రష్యన్ భాషలో విడుదలయ్యాయి. సింగిల్ షెడ్యూల్లో 52 రోజుల్లో రూ.11 లక్షల వ్యయంతో 'శంకరాభరణం'ను నిర్మించారు ఏడిద. జాతీయ స్థాయిలో వ్యాయర్ షిప్‌ను తెచ్చుకున్న సినిమా. ఈ సినిమాను మలయాళం లోకి డబ్ చేశారు. అయితే పాటలను మాత్రం తెలుగులోనే ఉంచారు. ఎర్నాకులం లోని కవితా థియేటర్లో రెండేళ్ళు ఆడింది. అమెరికాలోనూ విడుదల చేశారు. 20 మంది యూనిట్ సభ్యులు అమెరికాలో 45రోజుల పాటు శంకరాభరణం నైట్స్‌ను నిర్వహించారు. తెలుగు సినిమాకు అమెరికాలో అంతగా బ్రహ్మరథం పట్టడం అదే ప్రథమం. జాతీయ స్థాయిలో స్వర్ణకమలం కూడా సాధించింది. ఈస్ట్ ఫ్రాన్స్‌లో సంగీత ప్రధాన చిత్రాలు మాత్రమే పాల్గొనే బెసన్‌కాన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాకు బెస్ట్ ఫిల్మ్ అవార్డు లభించింది. ఈ సినిమాను ఆంధ్రపద్రేశ్ నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, తమిళనాడు సీఎం ఎంజీ రామచంద్రన్, శివాజీ గణేషన్, కేరళ నాటి సీఎం తదితరులు వీక్షించి ప్రశంసల వర్షం కురిపించారు. కమర్శియల్ సినిమా హవా నడుస్తోన సమయంలో ఈ సినిమా అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. తర్వత దేశ, విదేశాల్లో ఎన్నో అవార్డులను కొల్లగొట్టింది. ఆ తర్వాత భారతిరాజా దర్శకత్వంలో 'సీతాకోక చిలుక'ను నిర్మించారు. అది జాతీయ స్థాయిలో 'ఉత్తమ ప్రాంతీయ చిత్రం'గా రజత పతకాన్ని, రాష్ట్ర స్థాయిలో బంగారు నందిని అందుకుంది. అలీకి ఈ సినిమాకు ఉత్తమ బాలనటుడు అవార్డు లభించింది. ఆ తర్వాత ఆయన తెరకెక్కించిన సినిమా 'సాగర సంగమం'. బెంగుళూరులో 575రోజుల అరుదైన రికార్డును సొంతం చేసుకున్న సినిమా అది. నేటివిటీ మార్పులతో తెలుగు, తమిళ్, మలయాళంలో ఒకేసారి విడుదలైన సినిమా ఇది. తమిళంలో 'సలంగై ఒళి' పేరుతోనూ మలయాళంలో 'సాగర సంగమం' అనే పేరుతోనే విడుదలైందీ సినిమా. ఇండియన్ పనోరమకు ఎంపికైంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కు ఉత్తమ గాయకుని గా జాతీయ అవార్డు వచ్చింది. ఆపద్బాంధవుడు (1992), స్వర కల్పన (1989), స్వయం కృషి (1987), సిరి వెన్నెల (1986), స్వాతి ముత్యం (1985), సాగర సంగమం (1983), సితార (1983), సీతాకోక చిలుక (1981), తాయారమ్మ బంగారయ్య (1979), శంకరాభరణం (1979), సిరిసిరి మువ్వ (1978), తదితర చిత్రాలను ఆయన నిర్మించారు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2015 అక్టోబరు 4న, ఆదివారం మూశారు.

# ప్రణీత్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .







**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రణీత్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం అని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.శాప్ చైర్మన్ రవి నాయుడు కోరిక మేరకు బుధవారం ప్రణీత్ ఫౌండేషన్ వారు తిరుపతిలో స్థానిక ఎస్.వి ఆర్ట్స్ కాలేజ్ లోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు 1లక్ష 75వేల రూపాయలు విలువగల ఆర్.ఓ వాటర్ కూలర్ ను వితరణగా ఇచ్చారు.ఈ ఆర్.ఓ వాటర్ కూలర్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ శాప్ చైర్మన్ రవి నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. ఎడిఫై స్కూల్స్ డైరెక్టర్, ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రణీత్ పెనుమాడు కోరిక మేరకు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఆర్.ఓ వాటర్ కూలర్ పనితీరును గమనించి మినరల్ వాటర్ రుచి చూశారు. ఈ సందర్భంగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రణీత్ ఫౌండేషన్ వారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అడిగిన వెంటనే ఆర్.ఓ వాటర్ కూలర్ ను వితరణగ ఇవ్వడం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ ఆర్.ఓ వాటర్ కూలర్ వల్ల క్రీడాకారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. రాబోయే కాలంలో ప్రణీత్ ఫౌండేషన్ వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ప్రత్యేకంగా అభినందించారు.ఆర్.ఓ వాటర్ కూలర్ వితరణకు చొరవ చూపిన శాప్ చైర్మన్ రవి నాయుడు కృషి హర్షణీయమని అన్నారు.అలాగే జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రణీత్ ఫౌండేషన్ వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా సంప్రదించవచ్చని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ,టి.టి.డి బోర్డ్ మెంబర్ పనబాక లక్ష్మి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రో.ఉమ, మాజీ ఎం.ఎం.ఏ సుగుణమ్మ , డిప్యూటి మేయర్ లు ముద్ర నారాయణ, మునికృష్ణ, టిడిపి ముఖ్య నాయకులు జేబి శ్రీనివాస్, దంపూరి భాస్కర్, డి.ఎస్.డి.ఓ సయ్యద్ సాహెబ్ , ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్ పి ఎం వి వి)లో ఇంట్రా-ఇన్‌స్టిట్యూషనల్ బిజినెస్ ప్లాన్ పోటీ

**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ పద్మావతి మహిలా విశ్వవిద్యాలయం, తిరుపతి లోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నొవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 22 మరియు 23 తేదీలలో రెండు రోజుల పాటు ఇంట్రా-ఇన్‌స్టిట్యూషనల్ బిజినెస్ ప్లాన్ పోటీ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఐ ఐ సి కో-కన్వీనర్ డా. జి.లతా మరియు సభ్యులు శ్రీమతి జె. రాజ్యలక్ష్మి, డా. ఎన్. రామజ్యోతి సమన్వయంతో నిర్వహించారు. ఈ పోటీ విద్యార్థులకు తమ వినూత్న వ్యాపార ఆలోచనలను ప్రదర్శించేందుకు అలాగే నిపుణుల ఎదుట వ్యాపార ప్రణాళికలను ప్రతిపాదించేందుకు ప్రేరణనిచ్చే వేదికగా నిలిచింది. 12 బృందాలు తమ బిజినెస్ ఐడియాలతో పోటీలో పాల్గొన్నారు. వీటిలో స్థిరమైన అభివృద్ధి, డిజిటల్ పరిష్కారాలు, సామాజిక ఉపాధి, మహిళా కేంద్రిత ఆవిష్కరణలపై దృష్టి కేంద్రీకరించారు.
పోటీకి న్యాయనిర్ణేతలుగా డా. ఎస్. గౌతమి, ప్రొఫెసర్, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్, తిరుపతి శ్రీమతి జి. సుకన్యా, రాగలైఫ్ వ్యవస్థాపకురాలు వ్యవహరించారు. వారు ఆవిష్కరణ, అమలు సాధ్యత, సామాజిక ప్రభావం మరియు స్థిరత వంటి అంశాల ఆధారంగా ప్రణాళికలను మూల్యాంకన చేశారు.



విజేతలకు ధృవపత్రాలు మరియు బహుమతులు ప్రదానం చేయబడింది. కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరై, విద్యార్థుల్లో ఉద్యమాత్మక ఆలోచనలను పెంపొందించాల్సిన అవసరం మరియు సంస్థలో ఆవిష్కరణల వాతావరణాన్ని తీర్చిదిద్దడం ముఖ్యం అని అభిప్రాయపడ్డారు. ఈ పోటీ విద్యార్థుల్లో వ్యాపార ప్రేరణను రేకెత్తించడమే కాక, ఎస్ పి ఎం వి వి లో ఆవిష్కరణలు , వ్యవస్థాపకతను ప్రోత్సహించే సాంస్కృతిక వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలిచింది.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

**రాష్ట్ర అధ్యక్షుడు పామిడి సాకే ఓబులేష్**



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి**

ఈరోజు 23.04.2025 తేదీన పామిడి మండలం తాసిల్దార్ గారికి భారతీయ భీమ్ సేన వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు మరియు రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు కమిటీ సభ్యులు కలిసి పామిడి మండలం పామిడి పంచాయతీ నందు బడుగు బలహీన వర్గాలు %దీజ.రాజ.రా%. వెనుకబడిన %రాజ% లకు ఇంటి స్థలాలు ఇండ్లు లేక బాడుగ ఇళ్లల్లో ఉంటూ బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడుతూ మరియు పిల్లలను చదివించుకోలేక వారి వారి కుటుంబాలు చిన్న భిన్నంగా అవుతున్నాయి. ఈ పేద వర్గాలు జీవితాలు ఆత్మహత్యకు దారితీస్తున్నాయి కావున పేద వర్గాలను గుర్తించి నిరుపేద కుటుంబాలకి ఇంటి స్థలాలు మూడు సెంట్లు ఇచ్చి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కణంపల్లి రమేష్ మదన్ మోహన్ రెడ్డి గంగాధర్ జాఫర్ బోయ శివ

## అత్యుత్తమ బోధనతో ఉత్తమ ఫలితాలు సాధ్యం



**బద్వేల్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** గ్రామీణ ప్రాంత సాధారణ విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పొన్నవోలు గోపిరెడ్డి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పొన్నవోలు బ్రహ్మానంద రెడ్డి తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భాగంగా పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 64 మంది విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థిని బి.స్రవంతి కి 591/600మార్కులు, వి. చేతన్ శ్రీధర్ రెడ్డి 588/600మార్కులు,సి.సుమ హర్షిణి 584/600 మార్కులు, ఎమ్.లోకేశవ కృష్ణ 582/600మార్కులు సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో మొత్తం 64 మంది విద్యార్థులు గాను 31మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలియజేశారు. ఉపాధ్యాయుల నిరంతర కృషి, అత్యుత్తమ బోధనతో ఈ ఘన విజయాన్ని సాధించినట్లు తెలిపారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని ,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మానంద రెడ్డి పలువురిని అభినందించారు.

## అంగరంగవైభవంగా బడేమియా హజరత్ ఉరుసు ఉత్సవాలు



**కంచికచర్ల, ప్రజాజ్యోతి - ఏప్రిల్ 22,** కంచికచర్ల మండల పరిధిలోని పెండ్యాల గ్రామము నందు బుధవారం గ్రామ సర్పంచ్, మైనారిటీ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి బడేమియా హజరత్ ఉరుసు ఉత్సవాలలో పాల్గొని భక్తులకు, స్థానికులకు మజ్జిగా మరియు రహదారి వెంబడి తినుబండారాల కిట్లను ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణి చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్దలతో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు బడేమియా హాజరత్ ను కొలుస్తారని తెలిపారు అదేవిధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో వేలాదిగా ప్రభాలు పెట్టుకొని స్థానికంగా మునేటి మార్గాన పెండ్యాల గ్రామము నుంచి తుర్లపాడు గ్రామమునకు తరలి వెళ్లి అక్కడ రాత్రి బస చేసి బందు మిత్రులతో వంటకాలు చేసుకొని అక్కడే అందరూ భోజనం చేస్తారని ఆ బడేమియా హజరత్ అశీసులతో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని సుఖసంతోషాలతో అందరూ బాగుండాలని ఆ బాబా వారిని వేడుకొన్నట్లు తంగిరాల సౌమ్య తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బీజేపీ జనసేన నాయకలు పెండ్యాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కమిటీలు ఏర్పాటు



**కంచికచర్ల, ప్రజా జ్యోతి - ఏప్రిల్ 22** కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీలు బుధవారం సర్పంచ్ మన్నే సాత్విక అధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న ఈ కమిటీ సభ్యులకు తెలుపగలరని మన్నే సాత్విక తెలిపారు.తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీలకు ఏర్పాటుకు హాజరైన కంచికచర్ల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు.బాబు కు ఇటీవలే కంచికచర్ల మండల మార్కెట్ యార్డు చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా సన్మానం చేసి అభినందనలు తెలిపిన సర్పంచ్ మన్నే సాత్విక మరియు పేరకలపాడు తెలుగు దేశం పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా బడే హాజరత్ ఉరుసు ఉత్సవాలు

**మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు**



**కంచికచర్ల, ప్రజాజ్యోతి - ఏప్రిల్ 22** కంచికచర్ల మండలంలో పెండ్యాల గ్రామం నుండి ముస్లిం సోదరులు, చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న బడే హాజరత్ బాబా వారి ఉరుసు ఉత్సవాలకు తరలివెళ్లే కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడే హాజరత్ బాబా వారి ఉర్సు ఉత్సవాలు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం అని ఆయన అన్నారు.ఈ వేడుకలో భాగంగా పెండ్యాల మునేటి తీరం నుండి ఎడ్లబండ్ల లో ప్రయాణం చేసి ముస్లిం సోదరులను కలిసి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎంపీపీ మలక్ బషీర్ ఏర్పాటు చేసిన, మజ్జిగ, మంచినీరు బాటిల్లు భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎంపీపీ మలక్ బషీర్, మాఫ్ ఎంపీటీసీ బడే హాజరత్, గ్రామ పెద్దలు చాన్ బహుదూర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డి సత్యనారాయణ, మర్తా శీను, మంగళపూడి కోటి,ఉయ్యూరు వెంకట రెడ్డి , అదియ్య. ముస్లిం పెద్దలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి ,అమ్మవారి ఆశీస్సులు పొందిన సూత్రధారి సినిమా బృందం...





**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీవారి ,అమ్మవారి ఆశీస్సులు పొందడం చాలా సంతోషకరంగా ఉందని సూత్రధారి చిత్ర బృందం హర్షం వ్యక్తం చేశారు మే 9న కర్ణాటక అంతట సూత్రధారి కన్నడ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆ చిత్ర నిర్మాత నవరసన్, హీరో చందన్ శెట్టి హీరోయిన్ అపూర్వ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవారి ఆశీస్సులతో పాటు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మీడియాతో మాట్లాడుతూ మా చిత్రం యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ ని కూడా ఆకర్షిస్తుందని అన్నారు. ఈ చిత్రం విజయవంతం కావాలని శ్రీవారి ఆశీస్సులతో పాటు శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులు కూడా పొందామని అన్నారు. ప్రేక్షకులందరూ సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

# కాశ్మీర్ లో టూరిస్టుల పై కాల్పులు జరిపిన ఉగ్రవాదులకు ఉరి శిక్ష వేయాలి - ఆవాజ్

**బద్వేల్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ ఆవాజ్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ కడప జిల్లా అధ్యక్షులు పి , చాంద్ భాష . బద్వేల్ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ,అబ్దుల్ సత్తార్ ,ఎస్ ,అన్వర్ భాష లు ,మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహెల్ గావ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పుల జరిపి 27 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్నారన్నారు. ఈ సంఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తు తీవ్రంగా ఖండించారు, ఉగ్రవాదుల కాల్పులలో మరణించిన భారత ముద్దుబిడ్డలకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నామన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు. మృతిచెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. అక్కడ తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడాలని అందుకు అందరూ సహకరించాలని సంయమనంతో సామరస్యపూర్వకంగా సోదరభావంతో మెలగాలని అన్నారు. మృతి చెందిన కుటుంబాలకు భారత ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి 5 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ముష్కరులను పట్టుకొని కులము, మతము భేదం లేకుండా ఉరిశిక్ష వేయాలన్నారు,భారత



ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేతలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా మరియు అశ్రద్ధగా నడుచుకోకుండా ఉక్కుపాదం మోపాలన్నారు. భారతదేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు, ఇలాంటి సంఘటనలు భారతదేశ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు, ఈ సమావేశంలో ఆవాజ్ నాయకులు ఎస్ రహీం , కేబి రసూల్ , పి ,అల్లా బాకాష్ , ఎస్,అబ్దుల్లా ,ఎస్,ఫారుక్ పాల్గొన్నారు.

# హిందువుల పైన కాల్పులు జరిపిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన సిపిఐ

**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** భారతదేశంలో ఉన్న మతసామరస్యాన్ని చూసి ఓర్వలేకనే ఉగ్రవాదులు దాడికి పాల్పడినారు, భారతదేశ సమైక్యతను దెబ్బతీయడానికి ఉగ్రవాదు లు ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ఆరోపించారు.బుధవారం గుంతకల్లు పట్టణ కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం జగదీష్ మాట్లాడుతూ కాశ్మీర్ పహాల్గామ్ యాత్రికుల పైన విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చిన ఉగ్రవాదులు చర్య పిరికిపందల చర్య అని పేర్కొన్నారు.కేవలం హిందువులను టార్గెట్ చేసి కాల్చిన ఉగ్రవాదులు చర్యను బట్టి చూస్తే ఇది భారతదేశం లో ఉన్న మత సామరస్యాన్ని దెబ్బ కొట్టాలని హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపే ఇలాంటి దుశ్చర్యలకు ఉగ్రవాదులు పాల్పడడం సహించరానిదని అందువలన ఇలాంటి సంఘటనలు యావత్ ప్రపంచము ముక్తకంఠంతో ఖండించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దాడిలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు సిపిఐ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి



బి మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్,సిపిఐ రూరల్, కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయు లు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి శివ,సిపిఐ నాయకులు మక్బూల్ బాషా, డైమండ్బూర్ వెంకట నాయక్, నందు,బాబి,మధు,గడ్డం భాష,పాత గుంతకల్లు హమాలీలు,మిల్లు హమాలీలు,ట్రాన్స్పోర్ట్ హమాలీలు,ఆర్టీసీ యూనియన్ కార్గో హమాలీలు మరియు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంపన్నుడు ఉపాధ్యాయునిగా విశిష్టమైన సేవలు





**కళారంగం లోనూ అందవేసిన చెయ్యి**

**యంగ్ స్టార్ యూత్ క్లబ్ లోనూ ప్రధాన భూమిక**

**ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎనలేని గుర్తింపు**

**సామాజిక , ఆధ్యాత్మికలో సేవా గుణాన్ని చాటుకున్న కోరుకొండ విజయ్ కుమార్**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** అతనిది భోధనా వృత్తి ...సమాజ సేవ అతని ప్రవృత్తి... యంగ్ స్టార్ యూత్ క్లబ్ లోనూ సుదీర్ఘమైన సేవలు.ఉపాద్యాయ సంఘ నేతగా స్ఫూర్తిదాయకమైన గుర్తింపు.కళారంగం లోనూ ఆయన ప్రతిభ అద్భుతం.సేవా స్ఫూర్తితో ఆదర్శంగా నిలిస్తున్న కోరుకొండ విజయ కుమార్ పొందూరు పట్టణంలో యంగ్ స్టార్ యూత్ క్లబ్ పౌర సమాజంతో పెనవేసుకున్న బంధం వివరించలేనిది. ఈ క్లబ్ ప్రభుత్వానికి సమాంతరంగా ప్రజల్లో విస్తృతమైనటువంటి ,చైతన్య వంతమైన సేవలు అందిస్తూ స్ఫూర్తిదాయకంగా సేవలు అందిస్తూ ప్రధాన భూమిక వహిస్తుంది. ఈ క్లబ్ లో పలువురు ఉపాద్యాయులు , వైద్యులు సామాజిక భాధ్యత తో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. వీరిలో కోరుకొండ విజయ్ కుమార్ మాష్టారు ఒకరు. ఈయన ఉపాధ్యాయులుగా పొందూరు మండలం తో పాటు పరిసర మండలాలలో మూడున్నర దశాబ్దాల పాటుగా విధులు నిర్వహించారు.ఇచ్ఛాపురం సమితి అంగపురం లో ప్రారంభమైన ఆయన భోధన పొందూరు ,జి సిగడాం ,



సంతకవిటి మండలాలలో పనిచేసి పొందూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెంబర్ 1 లో ఎల్.ఎఫ్.ఎల్ ప్రధాన ఉపాధ్యాయునిగా విశేషమైన సేవలు అందించారు. పాఠశాల ఉద్యానవనంలో ఎన్నో విద్యా కుసుమాలు విరయించి , వారి ఉన్నతికి ఉత్తమ బాటలు వేసే దిశగా విద్యార్థులకు విద్యను అందజేశారు. పనిచేసిన చోట విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా ఆయా పాఠశాలలను మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు విశేషంగా కృషి చేశారు. పనిచేసిన పాఠశాలల్లో విద్యా కుసుమాలని వెదజల్లేలా భోధన సాగించేవారు. ఇదే సమయంలో తనకు జన్మనిచ్చిన పొందూరు పట్టణానికి ఏదైనా సేవా చేయాలనే సంకల్పం చేశారు. అదే సమయంలో యాభై ఏళ్ల క్రితం ఏర్పడ్డ యంగ్ స్టార్ యూత్ క్లబ్ లో ముఖ్య భూమిక పోషించారు .ఈ క్లబ్ ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన , అక్షరాస్యత పెంపు తారా రహిత గ్రామ నిర్మాణం యువతకు ఉద్యోగ, అవకాశాలు,మహిళల్లో మూడ నమ్మకాలు నిర్మూలన వంటి అనేక చైతన్య వంతమైన కార్యక్రమాలు నిర్వహించారు.ఏపి. టి.ఎఫ్ ఉపాద్యాయ సంఘం భాద్యుల గానూ , ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి ఇతను చిత్తశుద్ధితో కృషి చేశారు. ఏపి.టి.ఎఫ్. మండల శాఖ అధ్యక్షునిగా , ప్రస్తుత రాష్ట్ర కౌన్సిలర్ గా ఉపాద్యాయుల సమస్యలపై పోరాటం సాగిస్తూ
జిల్లా స్థాయి నాయకత్వం తో పాటు రాష్ట్ర స్థాయి నాయకత్వం తోనూ అత్యంత సన్నిహిత సంబందాలు నిలిపారు. కళా రంగం లోనూ విజయ్ కుమార్ మాష్టారు ది అందవేసిన చేయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ తాను కూడా అందులో భాగస్వామిగా నిలిచారు.కలలు అన్న కళాకారులు అన్న ఇతనికి ఎనలేని ప్రేమానురాగాలు. దుర్మార్గాలను , సాంఘిక దురాచారాలను ఎత్తి చూపుతూ సమాజ మార్పు కోసం సాంఘిక నాటకాలు , విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు , నాటకాలు ప్రదర్శించడం ఆయన నైజం. ఆధ్యాత్మిక సేవలోనూ పొందూరు పైడితల్లి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి లోనూ విజయ్ కుమార్ క్రియాశీలకంగా వ్యవహరించారు. దివంగత అనకాపల్లి అక్కలనాయుడు మాష్టారు,కాళ్ళ కూరి శాంతారాం మాష్టారు , ఆచంటి విజయ్ కుమార్ వంటి వారితో కలిసి దేవాలయం నిర్మాణం లోనూ ప్రాంగణం అభివృద్ధి లోనూ చిత్తశుద్ధితో కృషి చేశారు. తన సామాజిక వర్గం లోనూ విశేషమైన సేవలందించారు. ఎవరికైనా కష్టం అంటే వారి ముందు నిలుస్తూ వాటి పరిష్కారానికి కృషి చేశారు.ఇటువంటి సేవా గుణం ఉన్న విజయ్ కుమార్ మాష్టారు సేవలను పలు రాజకీయ పార్టీల నాయకులు రాజకీయాలకు అతీతంగా గుర్తించి గౌరవిస్తారు. వివిధ రంగాల్లో విస్తృతమైన సేవలు అందిస్తూ నెంబర్ 1 పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా నేడు 42 సంవత్సరాల ఉద్యోగ బంధానికి , విద్యా మార్గదర్శకాలకు , తరగతి గది బోధనకు దూరమవుతున్న కోరుకొండ విజయ్ కుమార్ మాష్టారు నేడు పదవీ విరమణ పొందడంతో కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర ,మండల ఏ.పి.టి. ఎఫ్ సిబ్బంది , మండల ఉపాద్యాయ సంఘాలు ,ప్రభుత్వ పాఠశాల సిబ్బంది , యంగ్ స్టార్ యూత్ క్లబ్ సభ్యులు , పైడితల్లి అల్లాయ కమిటీ సభ్యులు , పట్టు శాలి సంక్షేమ సంఘ సభ్యులు ఆయనకు పదవీ విరమణ శు భాకాంక్షలు తెలిపారు.

## అగ్రస్థానంలో నిలిచిన ఆదర్శ విద్యార్థులు



**ప్రజా జ్యోతి( బూర్జ)** రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం ఓ .వి.పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండలంలో అగ్రస్థానాన్నిలిచారు. బుడుమూరు ఉదయ్ కుమార్ 600 మార్కులకు గాను 593 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు. జిల్లాలో రెండవ విద్యార్థిగా అత్యధిక మార్కులు సాధించాడు. జిల్లాలో ఉన్న 13 మోడల్ స్కూల్ గాను ఓ వి.పేట మోడల్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. బుడుమూరు ఉదయ్ కుమార్ తండ్రి రమణమూర్తి ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్ ఆశయమంతా తండ్రికి తగ్గ తనయుడిగా ఉండాలని తండ్రి బాటలో నడవాలని ఉపాధ్యాయ సిబ్బంది అంత సూచించారు .అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరావు విద్యార్థులకు. స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు.

## పబ్లిక్ పరీక్షలలో పాలకొల్లు టౌన్ ఫస్ట్ సాధించిన సంధ్యారాణి.



**పాలకొల్లు. ఏప్రియల్.23 ప్రజాజ్యోతి (కొట్టి రామం)** బుధవారం వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో పాలకొల్లు టౌన్కు పాలకొల్లు బ్రాడీపేట శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని వింజమూరి సంధ్యారాణి 595 మార్కులు సాధించి పాలకొల్లు టౌన్ లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు శ్రీ చైతన్య పాఠశాల రీజినల్ ఇన్చార్జి బి రాజకుమార్ తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యలో ఎప్పుడూ ముందంజలో ఉంటూ పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని సంధ్యారాణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రాజేష్ బాబు పదవ తరగతి ఇన్ చార్జ్ ఓ సీతారామ్ కోఆర్డినేటర్ వి శ్రీకాంత్ ఉపాధ్యాయులు కె శివప్రసాద్, జి హేమలత మేరీ పుష్పలత బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో మాంటిస్సోరి ప్రభంజనం



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్23 ప్రజాజ్యోతి న్యూస్** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సత్తా చాటింది. ఈ సందర్భంగా యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. శిరిగినీడిసత్యదేవ్ 590 మార్కులతో మండలంలో ప్రథమ స్థానాన్ని, చెరుకు సుమాంజలి 588 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానాన్ని, బండారు మేఘన (585), కూన రేణుక (585), మేకా లక్ష్మీ భవ్య (585) మండలంలో తృతీయ స్థానాన్ని సాధించారని కరస్పాండెంట్ వి. వి. అనీష్ తెలియజేసారు. టి. తానియా (584), నాగుల్ల భవ్యశ్రీ (579), వేంపా కావ్యశ్రీ (577), నాయుడు అనిల్ కుమార్ (572) మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షలకు హాజరైన 51 మంది విద్యార్థులలో 16మంది విద్యార్థులకు 550 పైచిలుకు మార్కులు, 31మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు. 47మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులను స్కూల్. ప్రిన్సిపల్ వి .వి అనీష్ మరియు సిబ్బంది సత్కరించి అభినందించారు

## ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ను పరామర్శించిన రాజీవ్ కృష్ణ



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్23 ప్రజాజ్యోతి న్యూస్** అనారోగ్య కారణంగా విజయవాడ హాస్పటల్ లో జాయిన్ అయ్యి శస్త్ర చికిత్స చేయించుకున్న కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావుని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం యువ నాయకులు రాజీవ్ కృష్ణ రాజీవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే త్వరగా కోలుకుని ప్రజలకు మంచి పరిపాలన అందించాలని ఆకాంక్షించారు పరామర్శించిన వారిలో మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, ముఖ్య నాయకులు ఉన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ విజేత నూరు శాతం ఉత్తీర్ణత




**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్23 ప్రజాజ్యోతి న్యూస్** పదవ తరగతి 2025 పరీక్ష ఫలితాల్లో తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ తెలిపారు. ఎ. అమూల్య 533, పి సురేంద్ర నాయుడు 529, సి ఎచ్ సంజయ్ కుమార్ 522, ఎం హేమంత్ వర్ధన్ 519, వి వినోద్ 361, టి గణపతి 271 సాధించగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఆకుల లావణ్య లక్ష్మి ఎందరికో స్ఫూర్తి, ఆదర్శం

## స్వయంగా మీ ఇంటికి నేనే వస్తా కలెక్టర్ పి ప్రశాంతి

**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్23 ప్రజా జ్యోతి న్యూస్** దివ్యాంగత్వం చదువుకి అడ్డంకి కాదని నిరూపిస్తూ వంద శాతం దివ్యంగురాలైన అన్నదేవరపేట గ్రామానికి చెందినఆకుల లావణ్య లక్ష్మి ఇటీవల విడుదలైన ఓపెన్ స్కూల్ 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో 500 మార్కులకు 345 సాధించడం ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి లావణ్య లక్ష్మి తో కలెక్టర్ ఫోనులో మాట్లాడి, అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఈ సందర్భంగా లావణ్య లక్ష్మి కలెక్టర్ ను కలవడం కోసం కోరడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, లోపాన్ని అడ్డంకి కాదని నిరూపిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారని, మీ ఇంటికి స్వయంగా నేనే వస్తా అని హామీ ఇచ్చారు. చదువు యొక్క అవశ్యకత ను గుర్తించి, పదవ తరగతి పరీక్షలలో 500 లకి 345 మార్కులు 69 (శాతం) సాధించడం ద్వారా ఎంతో మంది కి స్ఫూర్తి ఆదర్శం అని పేర్కొన్నారు. మీ ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చదువుని కొనసాగించాలని, తగిన ఉద్యోగ భద్రత కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. దూర విద్య ద్వారా డిగ్రీ సాధించడం పై దృష్టి సారించాలని కలెక్టర్ ప్రశాంతి





కోరారుఈ సందర్భంగా జిల్లా పాఠశాల విద్యా అధికారి కెవాసుదేవరావు తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా లావణ్య లక్ష్మీ మాట్లాడుతూ చదువుకోవాలి అనే కోరిక ఉన్నప్పటికీ దివ్యాంగురాలు అయినందున నాలో నేనే మదన పడుతున్న సమయంలో నాకు ఆత్మస్థైర్యం పరీక్షలు రాయడానికి నన్ను ప్రోత్సహించి సిద్ధం చేసినమాజీ మంత్రి కేఎస్ జవహర్ కి జీవితాంతం రుణపడి ఉంటానని లావణ్య లక్ష్మీ తెలిపింది

# ఉగ్రవాదుల దాడులును ఖండించండి - ఎస్ఎఫ్ఐ

**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై 28 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న భయానక ఉగ్రవాద దాడిని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తోంది. బాధిత కుటుంబాలకు విద్యార్థుల తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసస్తూ..... మరణించిన వారికీ కొవ్వుతులతో నివాళులు అర్పించారు.మరికొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి మరియు వారు త్వరగా మరియు పూర్తిగా కోలుకోవాలని వారు అన్నారు. బుధవారం రోజున సాయంత్రం బాబు జగదీవ్ రావ్ భవన్ దగ్గర విద్యార్టినిలతో ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో కొవ్వుతుల ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు అక్బర్, రవి మాట్లాడుతూ..... ఈ క్రూరమైన నేరానికి పాల్పడిన వారిని త్వరితగతిన పట్టుకుని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలి. పోలీసులు మరియు భద్రతా బలగాలు కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిలోకి వస్తాయి కాబట్టి, అటువంటి దాడిని పట్టుకోవడంలో విఫలమైనందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ పిరికిపంద చర్యకు బాధ్యులైన వారిని బాధ్యులను చేసి శిక్షించేలా అన్ని చర్యలు తీసుకోవడం చాలా అవసరం. లోయలో ఇటువంటి అనాగరిక చర్య జరగడానికి వీలు కల్పించిన భారీ సంఖ్యలో



పర్యాటక ప్రదేశాలలో భద్రతా లోపాలు సహా, ఈ దుర్ఘటనకు సంబంధించిన ప్రతి అంశంపై సమగ్ర దర్యాప్తు జరపాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ దుఃఖ సమయాల్లో భారతదేశ ప్రజలకు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) అచంచలమైన సంఘీభావంగా నిలుస్తుంది. ప్రభావిత ప్రాంతంలోని పర్యాటకులు మరియు సాధారణ ప్రజల భద్రతను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి బలమైన చర్య తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో

# ఘనంగా ముగిసిన జాతీయ సదస్సు

**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం , సి డాక్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ అండ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టం పైన జాతీయ సదస్సు సమాపన సమారోహం రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటీ తిరుపతి నుండి ప్రొ.కృష్ణ ప్రపూర్ణ కీలక ప్రసంగం చేశారు, నేటి జ్ఞాన ప్రకృతి దృశ్యంలో ఐ కే ఎస్ ప్రాముఖ్యతను ఆయన అనర్గళంగా సంగ్రహించారు మరియు ప్రధాన స్రవంతి విద్య మరియు పరిశోధనలలో స్వదేశీ జ్ఞానం యొక్క నిరంతర అన్వేషణ మరియు ఏకీకరణ అవసరాన్ని నొక్కి చెప్పారు. అనంతరం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సి డాక్ సంస్థ ద్వారా టెక్నాలజీని విరివిగా సంస్కృత శాస్త్రాల్లో ఉపయోగిస్తూ, సంస్కృత జ్ఞానాన్ని ఆధునిక తరానికి ఏ.ఐ టెక్నాలజీ ద్వారా అందించడం కొరకు ఈ రెండు రోజుల సదస్సు ఇక్కడ నిర్వహించడం జరిగిందని, తద్వారా సంస్కృత విద్యార్థులు టెక్నాలజీలో మంచి జ్ఞానాన్ని నేర్చుకుని ముందుకు వెళ్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ చైర్పర్సన్ అద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ.కె.గణపతి భట్, ప్రొ.ఆర్.జె రమాశ్రీ కన్వీనర్ ఆఫ్ ది ప్రోగ్రాం, డా.జానకి పాల్గొని సంబంధిత విషయంపైన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకురాలు డా.మేరీ సుజాత సభాసంచాలకులుగా



వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు ప్రొ.బి.చంద్రశేఖరం, ప్రొ.శ్రీధర్, డా.జి.నాగలక్ష్మి, శ్రీమతి జి.ప్రసన్న, కె.సంకీర్తి మరియు విశ్వవిద్యాలయం విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

## ఉగ్రవాదుల దాడిని సమస్త సమాజం ఖండించాలి

### సిపిఎం పార్టీ మండల కన్వీనర్ జి. శ్రీరాములు

**ప్రజా జ్యోతి తుగ్గలి** సిపిఎం పార్టీ తుగ్గలి మండల కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం దగ్గర ఉగ్రవాదుల చేసినది దుర్మార్గపు దాడి అని, సమస్త సమాజం ఈ దాడిని ఖండించాలని, ఇలాంటి విద్రోహ చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిని సమస్త సమాజం ఖండించాలి : కేంద్రంలో ఉగ్రవాదుల దాడులను వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీతుగ్గలి మండల కన్వీనర్ శ్రీరాములు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ , జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదుల చేసినది దుర్మార్గపు దాడి అని, సమస్త సమాజం ఈ దాడిని ఖండించాలని, ఇలాంటి విద్రోహ చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ఇంటెలిజెన్స్ వైఫల్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తుందని, ఇలాంటి దుర్మార్గులను ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కరికి ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.



## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్.

**తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళపూడిమండలం,ఏప్రిల్23 ప్రజాజ్యోతి న్యూస్** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన స్వర్ణ భారతి విద్యార్థులు ధర్మవరంలో గల స్వర్ణ భారతి ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 69 మంది విద్యార్థులకు గాను 69 మంది విద్యార్థులు మొదటి శ్రేణి సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కోడి దివ్యశ్రీ (పెనకనమెట్ట) మార్కులు 582 ఆరుగొలను అభిషేక్ బాబు (చిడిపి) మార్కులు 581 గోగు జ్ఞాన లహరి (ధర్మవరం )మార్కులు 580 మేక శ్రీ శివరామ్ ప్రణయ్ (దొమ్మేరు) మార్కులు 580 సీమకుర్తి ఎల్ వి వి ఎన్ ఎస్ సింధుజ కుమారి (మలకపల్లి) మార్కులు 580 ఈ సందర్భంగా స్వర్ణ భారతి స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రతిభ చాటిన తిరుచానూరు హై స్కూల్ విద్యార్ధి

**ఏప్రిల్ 23,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఎస్ ఎస్ సి 2025 పరీక్షా ఫలితాలు ప్రకటించిన విషయం విధితమే. ఈ క్రమంలో తిరుపతి రూరల్ మండల పరిధిలోనీ తిరుచానూరు హైస్కూల్ కు చెందిన విద్యార్థి కె.సూర్యప్రతాప్ 566 మార్కులు తో తిరుపతి రూరల్ మండలంలోనీ హై స్కూల్స్ పరిధిలో మొదటి స్థానం సాధించాడు. అద్భుతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థిని తిరుచానూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళి,ఏపీ టీచర్స్ ఫెడరేషన్ గౌరవ సలహాదారు, 257ఎస్ వెంకట ముని,, ప్రత్యేకంగా అభినందించారు. కాగా తిరుచానూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గతం కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించడంతో పలు అధికారులు అభినందించారు.



## పదో తరగతి ఫలితాల్లో విక్టరీ విజయ దుందుభి..




**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్.** ఇవాళ విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విక్టరీ స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. పడాల దుర్గాప్రసాద్ 600 మార్కులకు గాను 592 మార్కులు, జి. గణేష్ 587 మార్కులు, డి.సాయి ప్రవల్లిక 581, మార్కులు సాధించి మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలవగా, తరువాత జి. దివ్య 579 పి. జ్ఞానేశ్వరి 558, ఎన్. సాత్విక్ 551, ఎన్. శరణ్య 544, పి. దినేష్ 536, పి. పవన్ 506, ఎల్. కేతన 504 టాప్ స్కోర్లు సాధించారు. మిగిలిన వారు కూడా 500 మార్కులకు దగ్గరగా మార్కులు పొంది అందరూ ఫస్ట్ క్లాసులు సాధించారని ప్రిన్సిపాల్ శంకర నారాయణ తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులును డైరెక్టరులు అప్పారావు, తారకేశ్వర రావులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు..

## పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచిన అమర్ జ్యోతి స్కూల్ విద్యార్థులు..

**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్..** రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల అమర జ్యోతి స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్పులు సాధించి విజయ దుందుభి మ్రోగించి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అన్ని పాఠశాలల కంటే అత్యధిక శాతం మార్కులు సాధించిన ఏకైక విద్యాసంస్థ అమర జ్యోతి స్కూల్. ఈ ఏడాది పదవ తరగతి (%బా.నా.జ%) ఫలితాలలో "అమరజ్యోతి స్కూల్ "విద్యార్థుల అత్యుత్తమ మార్కుల ప్రభంజనం. అత్యధిక మార్కులు సాధించిన అమర్ జ్యోతి పాఠశాల విద్యార్థులు 1.టి.చరిష్మా -587, 2.కె. జాహ్నవి-586, 3.ఎ. పవన్ తేజ-586, 4.కె. అనిల్ కుమార్-585, 5.ఏ. వందన-585,570 మార్కులు పై బడిన విద్యార్థులు 16 మంది విద్యార్థులు.550 మార్క్స్ పై బడిన విద్యార్థులు 28 మంది విద్యార్థులు. 500 మార్క్స్ పై బడిన విద్యార్థులు 42 మంది విద్యార్థులు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీక్రిష్ణ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అభినందించారు. ..




## కేజీబీవీ స్కూల్ అదనపు గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ .

**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్.** సమగ్ర శిక్ష అభియాన్ నిధులు 212.02 లక్షల వ్యయంతో అదనపు గధులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గం ఎల్ ఎన్ పేట మండలంలో గల ఎల్.యన్.పేట గ్రామంలో కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం అదనపు గధులకు గాను సమగ్ర శిక్ష అభియాన్ నిధుల సహకారంతో శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



# ఉగ్రవాదులు నడిరోడ్లు ఉరితీయాలి

## జనసేన పార్టీ నాయకులు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాల ప్రకటించాలని జనసేన పార్టీ కార్యాలయం నుండి సమాచారం అందడంతో అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. ఎందుకంటే ఇలాంటి వారిని ఉరి తీయాలి ఎందుకంటే ఏకంగా ఎన్కౌంటర్ చేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శరత్ మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి మండల కార్యదర్శి లాల్ స్వామి వేణుగోపాల్ జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము అనిల్ కొట్టాల సూర్య సిద్దయ్య ఖాజావలి వడ్డే రామాంజి లాయర్ సతీష్ కత్రిమల సుబ్బు బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి లక్ష్మణ్ కుమారు పురుషోత్తం శివ అభిరామ్ మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించిన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ నేతలు



**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గుంతకల్లు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పతాకాన్ని అవనతం చేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ జనసేన కన్నీటి నివాళులర్పి స్తుందని. దేశ సమగ్రత, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యుతం గా ఎదుర్కొంటామని, ఈ దుశ్చర్యను గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ జనసేన పార్టీ గుంతకల్లు పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురవ పురుషోత్తం జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుబ్బయ్య, సుంకర నాగరాజు, కసాపురం రామాంజి, జీవి రెడ్డి, మైనార్టీ నాయకుడు దాదు, ఆటో రామకృష్ణ, ముద్దలాపురం సూర్యప్రసాద్,ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన భద్రతపై పకడ్బందీ ఏర్పాట్లు..

## హెలిప్యాడ్, కాన్వాయ్ మార్గాల పరిశీలనలో ఎస్పీ..



**శ్రీకాకుళం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను పురస్కరించుకుని జిల్లా పోలీసులు భద్రతా ఏర్పాట్లపై పటిష్ట చర్యలు చేపట్టారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఈ నెల 26న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన హెలిప్యాడ్, సభ వేదిక, వాహనాల పార్కింగ్, లబ్ధిదారుల కలయక, కాన్వాయ్ మార్గాలు తదితర ఏర్పాట్లను శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ బుధవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు అధికారులతో కలిసి పలు కీలక ప్రాంతాలను పరిశీలించి, భద్రతా సెక్టార్ల ఇన్‌ఛార్జులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకం లేకుండా, ప్రతి అంశం కచ్చితంగా అమలవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు, పర్యటన రోజున ఏర్పడే ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకుని వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని సూచించారు. లబ్ధిదారుల రాకపోకలు, వేదికకు ప్రవేశ మార్గాలు, మీడియా సమీకరణ ప్రాంతాలు తదితరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

**విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలు ..**


పోలీసు, రవాణా, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు అమలవ్వనున్నాయని ఎస్పీ తెలిపారు. అన్ని విభాగాలు సమయానికి స్పందించి, సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. పరిశీలనలో ఎస్పీతో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, బారికేడింగ్, పోలీసు బృందాల కేటాయింపు తదితర అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటున్నారు.

### మినర్వా ప్రాంగణంలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల " గ్రాడ్యుయేషన్ డే "వేడుకలు ఘనంగా నిర్వహించడం




**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ఈ కార్యక్రమంలో యూకేజీ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ, , ఫౌండర్ డివీఎస్ రమేష్, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ఫౌండర్ డివిఎస్ రాజు రమేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల మదిలో తలెత్తే సందేహాలను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు చాలా ఓపికగా నివృత్తి చేయాలని అలా చేస్తే వారిలో నైపుణ్యాలను మెరుగుపడతాయని తెలియజేస్తూ వారి ప్రశ్నలకు విసుకు చెందకుండా వారి సందేహాలను నివృత్తి చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. చివరగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , వైస్ ప్రిన్సిపాల్ మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, భార్గవి, , పిటి శ్రీనివాస్, హసిత , లలిత , రజిత ,ప్రసన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### టిడిపి నూతన కార్యాలయంను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెంనాయుడు..



**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్** టెక్కలి నియోజకవర్గం నిమ్మడ స్వగ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవారం నాడు ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెంనాయుడు ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.

### నక్క వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.



**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలం సీది గ్రామానికి చెందిన నక్క తిరుపతిరావు - రాణి దంపతుల కుమార్తె (నూతన్ - హరిచంద్ర అనిల్ కుమార్) వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు..

### మోడల్ స్కూల్ లో ఘనంగా ప్రపంచ ఆంగ్లభాషా దినోత్సవం..



**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్** స్థానిక ఆదర్శ పాఠశాల పాతపట్నంలో ఈరోజు అనగా ఏప్రిల్ 23 ప్రముఖ ఆంగ్ల కవి, రచయిత అయిన షేక్స్పియర్ జన్మదినం సందర్భంగా ప్రపంచ ఆంగ్ల బాషా దినోత్సవం ను ప్రిన్సిపల్ రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరాజు , శ్రీనివాసరావు, లలిత కుమారి లతో పాటు ప్రిన్సిపల్ రత్నకుమారి గారిని కూడా ఘనంగా దుశ్శాలువ ల తో సత్కరించారు ఆంగ్ల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచంలో ఆంగ్లభాష ఇప్పుడు కీలక పాత్ర పోషిస్తుందని అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందిందని మనం ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సంపాదిస్తే ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా జీవించగలమని ఆంగ్ల భాష నైపుణ్యాలతో సులువుగా వివిధ రంగాలలో కొలువులు సాధించవచ్చు అని తెలియజేశారు కావున విద్యార్థులందరూ మాతృభాషతోపాటు ఇంగ్లీష్ ని కూడా పూర్తిస్థాయిలో నేర్చుకోవాలని అభిలషించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

### ఎంజీఆర్ ఉచిత మెగా డీఎస్సీ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎంజీఆర్...



**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్..** రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫ్యాకల్టీతో రేపటి నుంచి 40 రోజులపాటు ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుంది ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్,అభ్యర్థులకు మహేంద్ర జూనియర్ కళాశాలలో క్లాసులు ప్రారంభం కానున్నాయి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో రేపు అనగా 24 - 04 - 2025 గురువారం ఉదయం 09:00 గంటలు నుంచి ఎంజీఆర్ ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ ను పాతపట్నం మహేంద్ర జూనియర్ కళాశాలలో ప్రారంభం కానున్నాయని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు తెలిపారు గతంలో అత్యున్నత ఫ్యాకల్టీతో టెట్ కోచింగ్ ను అందించామని అలాగే రేపటి నుంచి 40 రోజులు పాటు రాష్ట్రస్థాయి అత్యుత్తమ అధ్యాపకులచే మెగా డీఎస్సీ కోచింగ్ అందిస్తున్నట్లు తెలిపారు ఈరోజు లక్ష్మీనర్సుపేటలో అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఉచిత మెగా డీఎస్సీ బ్రోచర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్కటి అవకాశాన్ని డీఎస్సీ అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

## ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం పాలిత)

# ఘనంగా 57 వ వార్షికోత్సవం





**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం పాలిత), 57 వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అనంతపురం శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం రిజిస్టర్ డాక్టర్ ఈ.రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థు లను ఉద్దేశించి మోటివేషన్ ప్రసంగం ఇచ్చారు.విద్యలో సమగ్ర అభివృద్ధి అవసరమ ని, కళాశాల చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు వారి లక్ష్యాన్ని చేరుకోవడానికి సోషల్ మీడియాను దూరంగా ఉంచాలని సూచించడం జరిగింది.గౌరవ అతిథులుగా గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ సాలాబాయి,చిప్పగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.వరదరాజులు పాల్గొని విద్యార్థులనుదేశించి ప్రసంగించడం జరిగింది. మరియు విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య , అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో కళాశాల సాధించిన విజయాలను వివరించి, భవిష్యత్ లక్ష్యాలను తెలియజేశారు. విద్యార్థులందరూ చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో మెరుగైన ఫలితాలను సాధించి, ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్, ఈ.రవి శంకర్ శర్మ ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కీలక పాత్ర పోషించారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు, డా. పి జనార్దన్ శాస్త్రి ,విద్యా సంవత్సరం 2024 -25 లో కళాశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, విద్యార్థులు క్రీడలు మరియు ఇతర పోటీలలో సాధించిన ఫలితాలను వివరిస్తూ వార్షిక నివేదిక ద్వారా తెలియజేశా రు.ఈ సందర్భంగా విద్యార్థు లు సాంస్కృతిక కార్యక్రమా లు ప్రదర్శించారు.నృత్యం, సంగీతం, నాటకాలు తదితర కళారూపాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ కోర్సులలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ: 3,000 నగదు బహుమతి, మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే వివిధ క్రీడాంశాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థు లు పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ జండా అవనతం





**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:**
జమ్మూ కాశ్మీర్ , పహల్గాంలో జరిగిన దుర్మార్గమైన ఉగ్రవాద దాడిలో 28 మంది పర్యాటకులను హతమార్చిన దుశ్చర్య మృతులకు నివాళిగా జనసేన పతాకాన్ని జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల్లో అవనతం చేశారు.బుధవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో జనసేనపార్టీ పతాకాన్ని సగం వరకు దించారు. ఈ సందర్బంగా జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ అమాయకమైన యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతిని చేకూరాలని ఆ భగవంతుడుని ప్రార్ధిస్తున్నామని తెలిపారు. ఈ దాడి సమాచారం తెలిసిన వెంటనే జనసేనపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చాలా కలత చెందారని,ఉగ్ర దాడిని జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మృతులకు సంతాపాన్ని తెలియజేస్తున్నాని ,మూడు రోజులపాటు సంతాప కార్యమాలు నిర్వహించాలని జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారన్నారన్నారు., ఈ కార్యక్రమంలో జనసేన శ్రీకాకుళం నియోజకవర్గ సమన్వయకర్త కోరాడ సర్వేశ్వరరావు, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శిలు కీర్తి సుశీల,బమ్మిడి సిద్ధు, చిట్టి భాస్కర్, శ్రీకాకుళం మండలపార్టీ అధ్యక్షులు తాటిరాజుల కుర్మారావు,జిల్లా నాయకులు శైలాడ సతీష్, సిద్ధయ్య, కింతలి సంతోష్, బొట్టా శంకర్ యాదవ్, తదితరులున్నారు,

# క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది..






**మూడు శాతానికి క్రీడా రిజర్వేషన్..**

**రాష్ట్ర రవాణా, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**

**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాయలసీమకే తలమానికమైన తిరుపతి పట్టణంలో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రెండు శాతం ఉన్న స్పోర్ట్స్ కోటానూ మూడు శాతం కోటాతో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.వి ఆర్ట్స్ కాలేజ్ లోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ తిరుపతి నందు పద్మ భూషణ్ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడాకారుడు వారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి యువజన క్రీడా శాఖా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, టి టి డి బోర్డ్ మెంబర్ పనబాక లక్ష్మీ, శ్యాప్ చైర్మన్ రవి నాయుడు, బి.సి యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాయలసీమకే తలమానికమైన తిరుపతి పట్టణంలో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నారా లోకేష్ బాబు నాయకత్వంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సౌత్ ఇండియా లో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సౌకర్యాలు గల ఇండోర్ స్టేడియం ను ప్రారంభించడం జరిగిందని ఈరోజు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు సి ఏస్ ఆర్ ఫండ్స్ తో పేద క్రీడా కారుల కోసం ఈ రోజు శ్రీనివాస స్పోర్ట్ ఆడిటోరియం నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. క్రీడాకారుల గౌరవం కోసం, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా..రాష్ట ప్రభుత్వం 3 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది అని అన్నారు. ఒలిపింక్స్, ఏషియన్ గేమ్స్ పాల్గొనడానికి వెళ్లే విద్యార్థులకు మంచి ప్రోత్సాహాలు ఇవ్వడం, శిక్షణ కాలంలో ఖర్చులు, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వ%శీ% భరిస్తుందని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు 81.5 శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి అని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అని అన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించండి తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన జేఏసీ చెలిమప్ప



**అనంతపురం ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** బెలుగుప్ప మండల వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కార మార్గం చూపి న్యాయం చేయాలని తాసిల్దార్ షర్మిల కి ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ ద్వారా చెలిమప్ప వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా రెవిన్యూ సమస్య ల కు మూల కారకులు రెవెన్యూ అధికారులే కారణమని సంవత్సరాలపాటు నెలల పాటు రెవెన్యూ అధికారుల చుట్టూ కోర్టు చుట్టూ తిరిగిన న్యాయం జరగడంలేదని భవిష్యత్తులో ఇలాంటివి పూనావృతం కాకుండా చూడాలని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇక్కడే న్యాయం జరిగితే ఉన్నత అధికారుల దృష్టికి ఎందుకు వెళతారని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప జిల్లా జేఏసీ నాయకులు దొన తిమ్మప్ప యలవలవంక తిమ్మప్ప నారాయణ కొండాపురం చనమల్లి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర దాడులు తీవ్రంగా కలచివేసింది... ఎమ్మెల్యే ఎంజీఆర్..

**టూరిస్ట్ లపై టెర్రరిస్ట్ ల దాడులను ఖండిస్తున్నాం..**





**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్.** మృత్తుల కుటుంబాలకు సంఘీభావం గా క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే .. నిన్న జమ్మూ కాశ్మీర్ పహేల్ ఘామ్ లో పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు,మృతుల కుటుంబాలకు సంఘీభావంగా ఈరోజు హిరమండలం మండలం,మర్రిగూడ గ్రామంలో క్రొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు,టూరిస్ట్ లపై టెర్రరిస్ట్ లు దాడిచేయడం తీవ్రంగా కలచివేసిందన్నారు

## మృత్తుల కుటుంబాలకు సంఘీభావం గా క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన జిల్లా వైసిపి నేతలు ..




**శ్రీకాకుళం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్..** జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ బైసారన్ దగ్గర టూరిస్ట్ లపై టెర్రరిస్టు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ శ్రీకాకుళం జిల్లా కేంద్రం 7రోడ్ల జంక్షన్ వైస్సార్ కూడలి వద్ద చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని వైఎస్ఆర్సీపీ ఆద్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలసి పాల్గొన్నారు.

## మండల స్థాయిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతంలో ప్రథమ స్థానంలో నిలిచిన వేడంగి హైస్కూల్.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి (కొట్టి రామం ) ఏప్రియల్. 23.** బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పోడూరు మండలంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతంలో మండల స్థాయిలో వేడంగి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలిచి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామచంద్ర మూర్తి తెలిపారు. తమ పాఠశాల నుండి 32 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తమ పాఠశాల 78% ఉత్తీర్ణత సాధించారన్నారు. పాఠశాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థులలో గుత్తుల పావని 531 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, పైల పావని గోలక్ష్మి 529 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ చవ్వాకుల కావ్య 501 మార్కులు సాధించి తృతీయ స్థానంలోనూ నిలిచారన్నారు. తమ పాఠశాల నుండి 32 మంది విద్యార్థులు హాజరు కాగా 18 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి లోను ముగ్గురు విద్యార్థులు ద్వితీయ శ్రేణి లోను నలుగురు విద్యార్థులు తృతీయ శ్రేణి లోను ఉత్తీర్ణత సాధించారని ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేకపోయారని ఆయన తెలిపారు. పాఠశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రత్తిపాడు మండలం మినర్వా తృతీయ స్థానం కైవసం చేసుకున్న మినర్వా



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** మార్చి నెలలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల లో మినర్వా స్కూల్ విద్యార్థిని వేముల సాయి శరణ్య 583 మార్కులతో మండల తృతీయ స్థానం , కే ప్రియదర్శిని 566 , ఎస్ ధర్మ స్వామి 559 , మార్కులు సాధించారని స్కూల్ హెచ్ఎం మల్లికార్జున్ తెలియజేశారు. అదేవిధంగా 500 మార్కులు పైగా 19 మంది విద్యార్థులు సాధించడం జరిగిందని తెలియజేశారు. వీరిని చైర్మన్ మురళీకృష్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# జలజీవన్ మిషన్ కింద 25 లక్షల తో కొళాయి కనెక్షన్లు..

కలెక్టర్ వెంకట మురళి..
చిన్న కొత్త గొల్లపాలెం లో నెరవేరిన సీఎం హామీ..
గ్రామంలోప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు ఏర్పాట్లు..



**బాపట్ల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో జల జీవన్ మిషన్ కింద 25 లక్షలతో కొళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీల అమలుపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి జల జీవన్ మిషన్ కింద పనులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. తద్వారా సురక్షితమైన తాగునీరు ఆ గ్రామ ప్రజలకు అందుతుందన్నారు. 9 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ వారంలో ముగుస్తుందన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. డి ఎం ఎఫ్ కింద రహదారుల నిర్మాణానికి మరో 3.15 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎనిమిది మందికి బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశామన్నారు. 249 ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు మండలాలలో అంబేద్కర్ భవనాలకు స్థలం కేటాయింపులు జరిగాయన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధించాలి..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..
కలెక్టరేట్లో గంజాయి,మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం..
అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్..





**బాపట్ల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరి కట్టాలనిజిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయిగంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను సరఫరాచేసే వారిపై పి.డి యాక్ట్ కేసులు పెట్టాలని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కాలేజీలు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలలో గంజాయి తీసుకునే వారి వివరాలను సేకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజల నుండి సమాచారం సేకరించి గంజాయి సరఫరా చేసే వారిని పట్టుకోవాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారిపై దాడులు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో గంజాయి విని యోగించే వారి యొక్క వివరాలను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా స్వీకరించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణకు1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఫిర్యాదులు చేయవచ్చునని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమాచారంఅందించి న ప్రజల వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచు తుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న 4 లక్షల కుటుంబాల ప్రజలకు గంజాయి డ్రగ్స్ నియంత్రణపై అవగాహన తెలియజేసే వాల్ పోస్టర్లు, కరపత్రాలు ప్రచురించి పంపిణీ చేయాలని ఆయన అధికారులు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, పోలీసుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల భవిష్యత్తు కు మార్గదర్శకాలు..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..
పి 4 అమరుపై అధికారులతో కలెక్టర్ భేటీ.
నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలి.
భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన..
జిల్లాలో 62 వేల బంగారు కుటుంబాలు..
పి 4 అమలకు కమిటీలు ఏర్పాటు..
సంత మంగమాగులూరు లో పింఛను చెల్లించకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం..





**బాపట్ల,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకి తెచ్చేలా మార్గదర్శిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 అమలు తీరుపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు జీవనోపాధి కల్పించడం, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 62,291 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. ఆ కుటుంబాలన్ని పేదరికం నుంచి బయటకు రావడానికి చేయూతనందించాలన్నారు. పి4 విధి విధానాలు అమలు కోసం జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమిస్తామన్నారు. ఆర్థిక, సామాజిక రంగాలలో పేద కుటుంబాలు ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు. ఒక్కొక్క మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లోని యువతకు నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శిలకు ఎలా ఆ కుటుంబాలకు సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. ఎలా ఎంపిక చేసుకోవాలి, ఎలా సహకరించాలి అనే అంశాలపై మార్గదర్శి కుటుంబాల వారికి అవగాహన కల్పించాలన్నారు. వీటిపై గ్రామస్థాయి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పక్కదారి పడితే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ ముగిసిన తక్షణమే మిగిలిన నగదును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. సంతమాగులూరు మండలంలో 6.41 లక్షలు పింఛన్ నగదు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు. అలాగే బాపట్ల, బల్లికురవ, మార్టూరు, వేటపాలెం, నిజాంపట్నం మండలాలలోను నగదు పక్కదారి పడితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. తక్షణమే బాధ్యులను సస్పెండ్ చేయాలని, వారిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదుతో చార్జ్ షీట్ పంపాలని తెలిపారు. తక్షణమే సంబంధిత మండలాల నుంచి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, డి ఆర్ డి ఎఫ్ సి డి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎండిఓ లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్యన మద్యం షాపు మరియు దాబాను అనుమతిని ఇవ్వడం ఎంతవరకు సమంజసం

**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం గ్రామం లో గల ఏపీహెచ్బి కాలనీలో సుమారు 50 కుటుంబాలు సుమారు 30 నుంచి 45 సంవత్సరాలు గా జీవనం సాగిస్తున్నారు .ఇక్కడ పాతపట్నంలో ఎక్కడా లేనంతట ప్రశాంతత ఆహ్లాదం ఇక్కడ ఉంటుంది. అదే కాక ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. అనగా ప్రభుత్వ పోలీస్ స్టేషన్ ఎండిఓ ఆఫీస్ ,ఇంటిగ్రేటెడ్ బిసి హాస్టల్ ,బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, గవర్నమెంట్ హాస్పిటల్, సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం ,పాతపట్నం కోర్టు ప్రాంగణం , సచివాలయం, ఆర్ అండ్ బి, వెలుగు ఆఫీస్, సబ్ జైల్ ,అగ్రికల్చర్ ఆఫీస్, రైల్వే ట్రాక్ , నేషనల్ హైవే, గ్రంథాలయము అదే కాక చిన్నపిల్లలు ఆడుకునే ఆట స్థలం, ఎక్కడైనా క్రీడలు జరిగితే ఇక్కడికే ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇక్కడికి వచ్చి ఆటలు పోటీ పెడతారు అలాంటి ప్రాంగణంలో గవర్నమెంట్ వాళ్లు మద్యం దుకాణానికి మరియు దాబాని అనుమతించడానికి ఏబిహెచ్బి కాలనీ వాసులు తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.సదరు అధికారులు తక్షణమే అనుమతి ఇచ్చిన మద్యం దుకాణాన్ని డాభాన్ని అనుమతులను ఉపసంహరించుకోవాలని కోరుకుంటూ ఏపీహెచ్బి కాలనీ బాధితుల తరపున కోరుకుంటున్నాము.





## ఈనెల 30 లోపు ఈ కేవైసీ చేయించుకోండి

**గుంతకల్లు ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఎనిమిది (8) మండలములలో ఉన్న రేషన్ కార్డు కలిగి ఉన్న ఈనెల 30 తేది లోపున ఈ.కె.వై.సి. చేయించుకోవాల ని లబ్ధిదారులందరికి అనంతపురము సంయుక్త కలెక్టర్ వారు తెలియజేసియు న్నారు.ఈ.కె.వై.సి. ఇంకనూ చేయించు కొనని లబ్ధిదారుల జాబితా సంబందిత రేషన్ షాప్ డీలర్ వద్ద, గ్రామ రెవిన్యూ అధికారి వద్ద మరియు మండల పౌర సరఫరాల డిప్యూటీ తహశిల్దార్ వద్ద లభ్యముగా ఉంటుందని తెలిపారు. అందువలన లబ్ధిదారులు సంబంధిత రేషన్ దుకాణం డీలర్ దగ్గర ఉన్న ఈ–పాస్ యంత్రంలో లేదా సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారి లేదా సచివాలయ సిబ్బంది వద్దకు వెళ్లి వి ఎస్ డబ్ల్యూ ఎస్ మొబైల్ యాప్ లో వేలిముద్ర వేసి ఈ.కె.వై.సి. పూర్తి చేయించుకొనవలసినదిగా తెలియచేయడమైనది.ఈ పాస్ యంత్రంనందు రెడ్ కలర్ కనిపిస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు మాత్రమే ఖచ్చితముగా ఈ.కె.వై.సి. చేయించుకోనవలసియుండును. అలా చేయించుకొనని యెడల, తదుపరి నెల నుండి సంబంధిత రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ నిలుపుదల జరుగునని పత్రికా ప్రకటన ద్వారా బుధవారం గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ అధికారి తెలియజేశారు.

## ఉగ్రవాద దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే ఆరణి, నేతలు..

ఉగ్రవాద చర్యలు నశించాలి – జనసేన..




**ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ.. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తూ.. తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పంచముఖి ఆంజనేయస్వామి కూడలి వద్దనుంచి కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ.. ర్యాలీగా నాలుగు కాళ్ల మండపం వరకు జనసేన నాయకులు, వీరమహిళలు, కార్పొరేటర్లు, జనసైనికులు ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నిన్న పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతులకు సంతాప తెలియజేయడం జరిగిందని, అభం శుభం ఎరుగని వారిని అన్యాయంగా కాల్చి వేయడం చాలా బాధాకరమన్నారు. భారత్ లో ఈ ఉగ్రదాడులను ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు ఖండించడం మన బాధ్యత అన్నారు. త్వరలోనే ఈ ఉగ్రదాడులకు ప్రతీకార చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ వీరమహిళలు, నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 10వ తరగతి ఉత్తీర్ణులకు అభినందన సన్మానం చేసిన త్రిమూర్తుల ఆలయ నిర్మాణకులలు కురువ లింగన్న




**ప్రజా జ్యోతి తుగ్గలి** విద్యార్థులకు సందేశాలు, శుభాకాంక్షలు విద్యార్థులు తమ జీవితంలో మరింత విజయం సాధించడానికి వారిని ప్రేరేపించే ఏ అవకాశాన్ని ఎప్పుడూ వదులుకోకూడదు. వారి విజయాలను జరుపుకోవడం లేదా పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందుకు అభినందనలు మరియు శుభాకాంక్షల సందేశాలు పంపడం వారిని ప్రేరేపించడానికి త్రిమూర్తుల ఆలయ నిర్మాణకులలు కురువ లింగన్న ముందు వుంటడు పదవ తరగతి ఫలితాలలో మెరిసిన విద్యార్థిని సన్మానించిన కర్నూలు జిల్లా తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామానికి చెందిన త్రిమూర్తుల ఆలయ నిర్మాణకులు కురువ లింగన్న గారు కడమకుంట్ల గ్రామానికి చెందిన గంజికుంట సుధాకర్ మరియు మరియు వసంతల కుమార్తె వాని గంజికుంట వాణి విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో 544/600 మార్కులు సాధించి సత్తా చాటింది ఈ సందర్భంగా మార్కులు సాధించిన అమ్మాయిని త్రిమూర్తుల ఆలయ నిర్మాణకులు కురువ లింగన్న గారు అమ్మాయిని అమ్మాయిని తల్లిదండ్రులను సన్మానించినారు అభినందించారు భవిష్యత్తులో విద్యను బాగా అభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాశించారు అలాగే ఏ ఒక్కరు ఇలాంటి మార్కులు సాధించిన అమ్మాయిలని అబ్బాయిలను గాని త్రిమూర్తుల ఆలయ నిర్మాణకులు కురువ లింగన్న ఇలాంటి వారిని సన్మానించ చున్నారు ఈ అమ్మాయి ఆళ్లగడ్డ మహాత్మ జ్యోతిబాపూలే నందు చదివినది.

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పాతపట్నంలో వైసిపి కొవ్వొత్తులు ర్యాలీ.





**పాతపట్నం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి న్యూస్** జమ్మూ కాశ్మీరులో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పాతపట్నం లో బుధవారము వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ నేతృత్వంలో యువత ,వైసిపి కార్యకర్తలు కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దుశ్చర్యలను నిరసిస్తూ యావత్ భారతదేశం ఖండిస్తు టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని యావత్ భారతదేశం ఖండించాలని ప్రదీప్ కోరారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ర్యాలీ నిర్వహించి కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తిడ్డిమి సర్పంచ్ తూలుగు ప్రవీణ్ కుమార్, ప్రహరాజపాలెం సర్పంచ్ పనుకు మోహనరావు, గోకవలస రాము, పడ్డ నేతాజీ, మజ్జి వరదరాజు, మజ్జి తిరుపతిరావు, బమ్మిడి శేఖర్, పైల భోగిరాజు, పెద్దింటి సుందర్రావు, బూరగం ఎంపీటీసీ మురళి అప్పో, చింతాడ త్రినాథ రావు, టంకాల సుధాకర్, డి ప్రకాష్ రావు ,పెద్దింటి నాగేశ్వరరావు,సాయి అప్పో, విస్సు ,పిన్నింటి ఫల్గుణ రావు, దాసరి సోమేశ్వరరావు, బడియాల హరి, పైల కిరణ్ కుమార్ మరియు యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు మన నేస్తాలు.. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి



**బాపట్ల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాప్ రిపోర్టర్))** పుస్తకాలు మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయి. మన జీవితాల్లో వెలుగులు నింపి, మనకు దారి చూపుతాయని మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. పుస్తక పఠనం మనిషిలో మానవీయ కోణాన్ని పెంచుతుంది. సంపూర్ణమైన జీవనాన్ని గడపడానికి దోహదపడుతుంది. పుస్తకాలు మనల్ని తెలియని లోకాలకు తీసుకువెళ్తాయి అని ఆయన వివరించారు. భావపురి పుస్తకోద్యమ సమితి, శాఖా గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఏ. శివాజీ గణేషన్, సమితి అధ్యక్షుడు డాక్టర్ పి సి సాయిబాబు, కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎం.నరసింహారావు, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా కాల్పులకు దిగడం దుర్మార్గం

**పెద్దపల్లి :** శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టులపై కాల్పులకు దిగడం దుర్మార్గ చర్య అని పలువురు ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పలు ప్రజాసంఘాలు, పౌర హక్కుల నాయకులు మాట్లాడారు. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కాల్పుల విరమణ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర గడ్చిరోలి, తెలంగాణ, ఒడిస్సా రాష్ట్ర అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని గత కొన్ని రోజులుగా దేశంలోని మేధావులు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, జర్నలిస్టులు, రచయితలు, ఎడిటర్లు, రాజ్యాంగాన్ని ఐదవ షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ పెసా చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసి హననాన్ని ఆపి వేయాలని, మావోయిస్టు ఉద్యమకారులను హతమార్చు డాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. మావో యిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాల ని కగార్ ఆపరేషన్ ఆపివేసి కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు విధి ఖరారు చేయాలని గతంలో లేఖ ద్వారా, బస్తర్ టాకీస్ అనే యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో నిన్న మావోయిస్టు పార్టీ ఉత్తర, పశ్చిమ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ రూపేష్ వెల్లడించిన ప్పటికి నిన్నటి నుండి చత్తీస్ ఘడ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట చుట్టూ పదివేల మంది సాయుధ పోలీసు బలగాలను హెలికాప్టర్లు, డ్రోణులను మోహరించి ఆదివాసులను, మావోయిస్టుల ను హతమార్చే లక్ష్యంతో జరుగుతున్న దాడిని నిలిపి వేసి శాంతి చర్చలు వెంటనే కొనసాగించాలని కోరారు. స మావేశంలో పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, యాదవనేని పర్వతాలు, సత్యనారాయణ, కె.విశ్వనాథ్, బాలసాని రాజయ్య, గాండ్ల మల్లేశం, మార్వాడీ సుదర్శన్, రామిల్ల బాపు, ముడిమడుగల మల్లయ్య, పొన్నం రాజమల్ల య్య, వెల్తురు సదానందం, రత్న కుమార్, పులిపాక రవిందర్, పుట్ట రాజన్న పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం

**గోదావరిఖని :** లష్కరేతోయిబా ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహగంవ్ వద్ద టూరిస్టులపై దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన యావత్ భారత దేశాన్ని కలిచి వేసింది. ఈ సంఘటనను ఖండిస్తూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కార్పోరేషన్అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ మరియు మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు.. ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అనడానికి ఈ ఘటన నిదర్శనం అని..భారత దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగేముందు ఇలాంటి దాడులు జరుగుతుంటాయి. ఎన్నికల దృష్టి మళ్ళించి తిరిగి మేమే బాధ్యత వహిస్తున్నం అని అబద్ధాలు చెప్పడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటు అని అన్నారు. ఈ ఘటన కి బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , మరియు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ కాంగ్రెస్ నేతలు కాల్వలింగస్వామి, మదరబోయిన రవికుమార్, ధీటీ బాలరాజు తిప్పరపు శ్రీనివాస్, గట్ల రమేష్ ముస్తఫా, పెద్దెల్లి ప్రకాశ్, సింహాచలం, దూళికట్ట సతీష్ ,బెంద్రం రాజిరెడ్డి, బాబుమియా, గడ్డం శ్రీనివాస్, సాంబమూర్తి , బండి రాము బుర్ల శ్రీనివాస్ , మొహిద్ సన్నీ, గుండేటి శంకర్ ,ఫజల్ యువజన కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం అధ్యక్షుడు నాజిముద్దీన్, పెరుక జ్యోతి కుడిదుల శివ దాసరి విజయ్, మెంటం ఉదయ్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిళ్ళ కొమురయ్య ,నూనె రవి, గంగ మల్లేష్ , భరత్, శివ, బీసీ ఠాకూర్, చిత్ర, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగ్గుమంటున్న బంగారం ధరలు


**హైదరాబాద్ :** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. పెళ్లి కూతురి మెడలో మెరిసే పసిడి, పేదింటి తల్లిదండ్రులకు కన్నీటి చుక్కలా మారుతోంది. తులం బంగారం లక్ష రూపాయలు పలుకుతుండటంతో, సామాన్యుడికి అది అందని ద్రాక్షలా తయారైంది. ఒకప్పుడు తమ స్థాయికి తగ్గట్టుగా బంగారు ఆభరణాలు కొని కూతుళ్లకు కానుకగా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దీంతో చాలామంది పాత బంగారం అమ్మి, తక్కువ మొత్తంలో కొత్త ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ ట్రెండ్ పెరిగిపోవడమే కాకుండా, తక్కువ క్యారెట్ల బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు.పల్లెటూర్లలో బంగారానికి ఉన్న ప్రాధాన్యత ప్రత్యేకమైనది. అది కేవలం అలంకరణ వస్తువు మాత్రమే కాదు, గౌరవానికి, సంపదకు చిహ్నం. పెళ్లిళ్లలో బంగారు ఆభరణాలు ఒక ముఖ్యమైన ఆచారం. ఒకప్పుడు పెళ్లి అంటే ఇరు కుటుంబాల వారు తమ ఆర్థిక స్థోమతను చాటుకునేందుకు పోటీపడి బంగారం కొనేవారు. కనీసం 30-40 గ్రాముల నుంచి సంపన్నులైతే కిలోల కొద్దీ బంగారం ఇచ్చేవారు. కానీ ఇప్పుడున్న ధరలతో గ్రాము బంగారం కొనాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి.బంగారం ధరలు ఆకాశాన్నంటుతుంటే, పాత బంగారం అమ్మేవారికి మరో చిక్కు వచ్చి పడింది. పాత బంగారం అమ్మితే వచ్చే లాభంపై పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కొనుగోలు చేసిన తేదీ నుంచి మూడేళ్లలోపు విక్రయిస్తే షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ వర్తిస్తుంది. ఇది మీ ఆదాయపు పన్ను శ్లాబ్ ప్రకారం ఉంటుంది. ఒకవేళ మూడేళ్ల తర్వాత విక్రయిస్తే లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ 20 శాతం వరకు ఉండవచ్చు. అంటే, పాత బంగారం అమ్మినా కొన్నా సామాన్యుడికి కష్టాలు తప్పేలా లేవు. ఒక తులం పాత బంగారం అమ్మితే తిరిగి ఎంత వస్తుందనేది దాని స్వచ్ఛత, అప్పటి మార్కెట్ ధరపై ఆధారపడి ఉంటుంది. అయితే, పన్నుల భారం కొంత మేర రాబడిని తగ్గిస్తుంది.బంగారం ధరలు మండిపోతుండటంతో, కొనుగోలుదారులు ఇప్పుడు 22 లేదా 24 క్యారెట్ల బంగారానికి బదులుగా 14 లేదా 18

# బదిలీపై వెళ్తున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్‌ని సన్మానించిన జిల్లా కలెక్టర్ పలువురు ఎమ్మెల్యేలు....



**బాపట్ల ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి జిల్లా స్టాప్ రిపోర్టర్)** రెవిన్యూ శాఖకు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ చేసిన సేవలు మరువరానివని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ బదిలీ పై వెళు తున్న సందర్భంగా వీడ్కోలు అభినందన సభ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల, వేమూరు శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, నక్క ఆనందబాబు, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ కలిసి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కు శాలువాలు కప్పి పుష్పమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లా సంయుక్త కలెక్టర్ బదిలీపై ఆర్టిజిఎస్ కు వెళుతున్నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరదలలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో జెసి విధులకు హాజరైనారాని తెలిపారు. ఆయన 2021 బ్యాచ్ కు చెందిన వారిని, ఆయన కుర్రవారని, వారికి అనుభవం ఉందో లేదో అనే సంశయం లో ఉన్నానని ఆయన తెలిపారు. జెసి కి ఇచ్చిన విధులను నిర్వహించడంలో వారు చేసిన కృషి ని ఆయన కొనియాడారు. వరద సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వస్తున్నారని సమాచారం తెలిసినప్పుడు వారి రూట్ మ్యాప్ తయారు చేయడంలో కష్టంలో ఉన్న సమయంలో జెసి గూగుల్ ద్వారా రూట్ మ్యాప్ తయారుచేసి చూపించాలని తెలిపారు మెగా పేరెంట్ మీటింగ్ లో పూర్తి బాధ్యతలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. కొత్తగల్లపాలెంలో పి4 ప్రారంభ కార్యక్రమంలో జేసి బాధ్యత తీసుకొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన అన్నారు. జిల్లా పిజిఆర్ఎస్ లో వెనుకబడి ఉన్నదని, దాన్ని అధిగమించి మొదటి స్థాయికి తీసుకురాగలిగారని పేర్కొన్నారు రీ సర్వేలో కూడా జిల్లాను నెంబర్ వన్ స్థాయికి తీసుకువచ్చారని. జిల్లాలో 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడంలో జెసి పాత్ర ఎంతో ఉందని కలెక్టర్ చెప్పారు ప్రజా ప్రతినిధులకు ఆయన ప్రీతిపాత్రులైనారని అన్నారు. జెసి అందరితో స్నేహపూర్వకంగా ఉంటారని అన్నారు. వారితో కలిసి పనిచేసిన మధురానుభూతులు పదిలంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు చెరగని చిరునవ్వుతో చురుకుగా పనిచేయడం జెసికి ఆభరణం లాంటిదన్నారు. జెసి ముఖం చూస్తే మనకు ఉండే టెన్షన్ పోతాయని ఆయన అన్నారు. జెసి నిజాయితీగా నిస్వార్ధంగా పనిచేసే వ్యక్తి అని తెలిపారు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉంటూ వారి జీవనం గడిపారని చెప్పారు ఆర్టిజిఎస్ కి వెళ్ళటం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. జెసిని ఒక కుటుంబ సభ్యునిగా భావించానని, ఆయన వెళ్లడం చాలా బాధాకరమని, ఆయన వెళ్లిన చోట విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ జెసి బాపట్ల జిల్లా వదిలి వెళ్ళటం దిగులుగా ఉందన్నారు. ఆయన చూడటానికి చాలా నెమ్మదస్తులుగా ఉంటారని, వారు చేసే పనులు చాలా వేగంగా ఉంటాయని సూచించారుఆయన ప్రవర్తన సాధారణ మనిషి లాగా ఉంటుందని అన్నారు. వారిలో నిజాయితీ, ధైర్యం,వేగంగా పనిచేయటం గొప్పతనం అని పేర్కొన్నారు వారు కేవలం తక్కువ కాలంలో పనిచేసి వెళ్లిపోవడం చాలా కష్టంగా ఉందన్నారు ఎవరైనా ఉద్యోగంలో చేరిన తర్వాత పనిచేస్తారని, కానీ జేసీ పని చేసిన తర్వాత ఉద్యోగంలో చేరాలని ఆయన అన్నారు. జేసీ సేవలను గుర్తించి వారిని మంచి పోస్టుకు బదిలీ చేశారని అన్నారు. వారి విజయం వారి సర్వీస్ లో ఉండాలని అన్నారు. ఎక్కడికి వెళ్ళినా బాపట్ల ప్రజలకు సహాయం అందించే విధంగా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ గా అవకాశం వస్తే బాపట్లకు రావాలని ఆయన కోరారు. ప్రభుత్వంలో, ప్రజలతో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు జెసి చీఫ్ సెక్రటరీ స్థాయికి ఎదగాలని వేగేశన ఆకాంక్షించారు. వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడుతూ, జిల్లా సంయుక్త కలెక్టర్ బదిలీపై ఆర్ టి జి ఎస్ కు సీఈవోగా వెళ్ళటం ఆనందకరమని, మరో పక్క బాధాకరమని ఆయన అన్నారు. జాయింట్ కలెక్టరుగా రాకమునుపే తెనాలి సబ్ కలెక్టర్ గా పరిచయం ఉందన్నారు. తెనాలిలో పసుపు కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదానికి గురైన సందర్భంలో వారు వ్యవహరించిన తీరు అభినందనీయమని ఆయన అన్నారు. ఏ విషయం అయినా సానుకూలంగా స్పందిస్తారని, ఈ ప్రాంతంలోని సమస్యలు, ప్రజల అవసరాలు గుర్తెరిగి పనిచేసిన అధికారని తెలిపారు వీరి సేవలను గుర్తించి ఆర్టిజిఎస్ కు తీసుకోవడం జరిగిందన్నారు. వారికి మంచి అవకాశాలు రావాలని, భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలని నక్క ఆనందబాబు సూచించారు బాపట్ల జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సేవలు, సహకారం ఎన్నటికీ మరువలేనిదన్నారు.జిల్లా పౌర సరఫరాల శాఖ, బావుడా, రెవెన్యూ శాఖ సిబ్బంది సహకారంతోనే పనిచేశానని తెలిపారు జిల్లా ప్రథమ స్థానంలో ఉండటానికి అధికారుల పనితీరే కారణమని పేర్కొన్నారు అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇనాం భూముల విషయంలో అధికారులు చాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. పరిపాలన వ్యవహారాలలో డిఆర్ఓ సహాయ సహకారాలు అందించారని చెప్పారు ఎటువంటి విషయంలోనైనా ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ చాలా అనుభవం కలిగిన వ్యక్తిని ఆయన అన్నారు. వారి అనుభవంతో చాలా నేర్చుకున్నానని అయన తెలిపారు. రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు కలెక్టర్ గారితో చర్చించి వాటి పరిష్కరించగలిగానని ఆయన అన్నారు. కలెక్టర్ సూచనలు, సలహాలు మేరకు పనిచేయగలిగానని ఆయన అన్నారు. నేను ఎప్పుడూ ఒంటరిగా ఉన్నానని అనుకోలేదని కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నట్లు భావించాలని ప్రఖర్ జైన్ తెలిపారు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వీఠలేశ్వర్ మాట్లాడుతూ, జెసికి అభినందనలు తెలిపారు. వారు వచ్చి తక్కువ కాలమైనా వారితో పని చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. జెసి చాలా సూక్ష్మ గ్రహి అని ఆయన అన్నారు. జెసి ఎంతటి సమస్యనైనా చాక చక్యంగా పరిష్కరించడం వారి గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. పోలీస్ శాఖకు జేసీ అంటే చాలా ఇష్టమని ఆయన అన్నారు. వారికి వారి కుటుంబానికి అంతా మంచి జరగాలని తెలియజేశారు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ వారి సేవలు, వారి అనుభవం, వారి విధుల పట్ల అంకిత భావం, వారు చేసిన సూచనలు, వారి నుండి నేర్చుకున్న పాఠాలు, దాని ద్వారా పలు శాఖల యొక్క పనితీరు మేరుగుపరుచుకోవటం లో దోహదపడ్డాయని, వారు జిల్లాలోని అనేక సమస్యలను పరిష్కరించారని పలువురు అధికారులు వారి గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, బాపట్ల,చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు,మండలాల తాసిల్దారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో రుణమాఫీ, రైతుభరోసా ఫ్లెక్సీలు




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల లబ్ధిదారుల వివరాలతో ఊరూరా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనుంది. దీని కోసం వ్యవసాయ శాఖ రూ. 28.35 కోట్లు విడుదల చేసింది. ఒక్కో గ్రామానికి మూడు ఫ్లెక్సీల చొప్పున మొత్తం 8.10 లక్షల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ పొందిన 24.76 లక్షల మంది రైతుల పేర్ల కోసం రూ. 7.35 కోట్లు, రైతు భరోసా పొందిన 69.98 లక్షల మంది రైతుల పేర్ల కోసం రూ. 21 కోట్లు కేటాయించారు. అత్యధికంగా నల్గొండ జిల్లాకు రూ. 2.13 కోట్లు విడుదల చేశారు.తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంగతి తెలిసిందే. హామీ ఇచ్చిన మేరకు రూ. 2 లక్షల వరకు రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేశారు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇక రైతు భరోసా పథకం కింద.. అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పెట్టుబడి సాయం అందిస్తున్నారు.ఖరీఫ్, రబీ రెండు విడతల్లో రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 2025 జనవరి 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. తొలి విడతలో 563 గ్రామాల్లోని 4,41,911 మంది రైతులకు పెట్టుబడి సాయం అందించారు. 17.03 లక్షల మంది రైతులకు ఒక ఎకరా వరకు సాగు భూమికి నిధులు జమ చేశారు. విడుతల మె?త్తం 69 లక్షల రైతుల అకౌంట్లలో కూడా డబ్బులు జమ చేశారు. ఈ నేపథ్యంలో ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సర్కార్ భావిస్తోంది.అందులో భాగంగా తెలంగాణలో అమలవుతున్న పంట రుణాలమాఫీ, రైతుభరోసా పథకాలపై తెలంగాణ వ్యాప్తంగా ఊరూరా ఫ్లెక్సీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందు కోసం రూ.28.35 కోట్లను వ్యవసాయశాఖ ద్వారా నిధులు విడుదల చేసింది. రూ.2 లక్షలలోపు రుణమాఫీ అయిన మె?త్తం లబ్ధిదారులు, రైతుభరోసా సాయం పొందిన వారి వివరాలను ఈ ఫ్లెక్సీలలో ప్రదర్శించాలని సర్కార్ ఆదేశించింది. ఒక్కో గ్రామానికి మూడు చొప్పున ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ఫ్లెక్సీకి రూ.350 చొప్పున వెచ్చించాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం 8.10 లక్షల ఫ్లెక్సీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.తెలంగాణలో 24,76,158 మంది రైతులకు రుణమాఫీ అయిందని సర్కార్ చెబుతోంది. వారి పేర్లను 2.10 లక్షల ఫ్లెక్సీలలో రాయించేందుకు వీలుగా మె?త్తంగా రూ.7.35 కోట్లను విడుదల చేశారు. రైతుభరోసాలో 69,98,729 మందికి సాయం అందినందున వారి పేర్లను 6 లక్షల ఫ్లెక్సీలలో రాయించేందుకు వీలుగా రూ.21 కోట్లను విడుదల చేస్తున్నట్లు వ్యవసాయశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అత్యధికంగా నల్గొండ జిల్లాకు రూ.2.13 కోట్ల నిధులు విడుదల చేసింది.

## 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి డబ్బులు

**నిజామాబాద్ :** రబీ పంటల దిగుబడి రైతులకు ఆనందాన్ని నింపింది. ఈ సంతోష సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా ధాన్యం నిల్వ కోసం అవసరమైన గన్నీ సంచులను పుష్కలంగా అందుబాటులో ఉంచామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన కేవలం 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన రైతు మహోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల శ్రమను గౌరవిస్తూ చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నీటిపారుదల రంగంపై భారీగా నిధులు వెచ్చించినా ఆశించిన ఫలితాలు సాధించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం ధాన్యం కొనుగోళ్లు దేశంలో ఎక్కడా లేని విధంగా సకాలంలో జరుగుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అన్నారు.నిజామాబాద్‌లో మూడు రోజుల పాటు జరగనున్న రైతు మహోత్సవాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని ఆయన సంతోషంగా ప్రకటించారు.

# బిజినెస్

## ఎయిర్‌టెల్ చేతికి అదానీ స్పెక్ట్రం





అదానీ గ్రూపునకు చెందిన స్పెక్ట్రంను భారతీ ఎయిర్‌టెల్ సంస్థ స్వాధీనం చేసుకుంది. భారతీ ఎయిర్‌టెల్ తన అనుబంధ సంస్థ భారతీ హెక్సాకామ్‌తో కలిసి అదానీ డేటా నెట్‌వర్క్‌కు చెందిన 26గిగాహెడ్జ్ బ్యాండ్‌లోని 400 మెగాహెర్జ్ స్పెక్ట్రమ్‌ను వినియోగించుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా ఎయిర్‌టెల్ తన 5జి సామర్థ్యాలను, నెట్‌వర్క్ కెపాసిటీని పెంచుకోనుంది. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి ఈ లావాదేవీ పూర్తి కానుందని ఆ సంస్థ పేర్కొంది. 2022లో జరిగిన స్పెక్ట్రం వేలంలో అదానీ డేటా నెట్‌వర్స్ రూ.212 కోట్లతో 400 మెగాహెడ్జ్ స్పెక్ట్రంను దక్కించుకుంది. గుజరాత్, ముంబయి, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, తమిళనాడులోని ఈ స్పెక్ట్రంను ఇక ఎయిర్‌టెల్ ఉపయోగించుకోనుంది. కాగా ఎంత మొత్తానికి ఈ స్పెక్ట్రం క్రయ, విక్రయం జరిగిందనే విషయాన్ని ఇరు సంస్థలు వెల్లడించకపోవడం గమనార్హం.

## ఫ్రీ ఏసీల స్కీమ్‌పై కేంద్రం స్పష్టత



ప్రజలకు ఉచిత ఎయిర్ కండిషనర్లు (ఏసీలు)ను అందిస్తామని హామీ ఇస్తూ ప్రభుత్వం 'పీఎం మోదీ ఏసీ యోజన 2025' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. ఈ పథకం కోసం నమోదు చేసుకునే అవకాశాన్ని ఇచ్చారని, నమోదు చేసుకున్న వ్యక్తులు 30 రోజుల్లోపు 5 స్టార్ ఏసీ డెలివరీ పొందవచ్చని ఆ వార్తలో ఉంది. ఈ పథకం కోసం 1.5 కోట్ల ఏసీలు సిద్ధం చేశారని, ఈ నేపథ్యంలో భారతదేశంలో భారీగా ఏసీల కొరత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు యూపీఎస్సీ మేటర్స్ అనే ఇన్‌స్టా పేజీలో ఈ పోస్ట్ చేసింది. 18 ఏళ్లు పైబడిన వారు ఉచితంగా 5-స్టార్ ఏసీను పొందేందుకు అర్హులని ఆ పోస్ట్‌లో ఉంది. ముఖ్యంగా ఏసీలు లేనివారికి 50 శాతంతగ్గింపు పొందవచ్చని పేర్కొంది. అయితే ఆ పోస్ట్‌లోని లింక్ క్లిక్ చేస్తే వినియోగదారులు రిజిస్ట్రేషన్ కోసం బీఎస్ఈఎస్ యమునా పవర్ లిమిటెడ్ వెబ్‌సైట్‌కు వెళ్తుంది.అయితే ఈ వైరల్ పోస్ట్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పీఐబీ అధికారిక హ్యాండిల్ ఈ మేరకు ఓ పోస్ట్ చేసింది. సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్న ఒక పోస్ట్ 'పీఎం మోదీ ఏసీ యోజన 2025' అనే కొత్త పథకం కింద ప్రభుత్వం ఉచితంగా 5-స్టార్ ఎయిర్ కండిషనర్లను అందిస్తుందని, అలాగే 1.5 కోట్ల ఏసీలు ఇప్పటికే సిద్ధం చేశారనే వార్త ఫేక్ అని స్పష్టం చేసింది.పీఐబీ ఫ్యాక్ట్ చెక్ డేటా ప్రకారం ఈ తరహా పథకమే లేదని పేర్కొంది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని విద్యుత్ మంత్రిత్వ శాఖ అలాంటి పథకాన్ని ప్రకటించలేదని పేర్కొన్నారు.

## రూటు మార్చిన టీమిండియా మాజీ కెప్టెన్



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 2021లో తొలిసారిగా ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ అయ్యాడు. ఈ ఏడాది ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యాడు. 2021 సంవత్సరంలో అనిల్ కుంబ్లే స్థానంలో గంగూలీ ఈ పాత్రలో నియమితులయ్యారు. ఇటీవలే ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా తిరిగి నియమితులైన సౌరవ్ గంగూలీకి ఇప్పుడు రూ.125 కోట్లు అందనున్నాయి. అతను తన కొత్త ఒప్పందంతో ఈ డబ్బును పొందనున్నాడు. దీంతో 'దాదాగిరి'ని వదులుకోవలసి వస్తోంది. సౌరవ్ గంగూలీ హోస్ట్ చేసిన బెంగాలీ క్విజ్ షో పేరు 'దాదాగిరి'. ఓ నివేదిక ప్రకారం, గంగూలీ స్టార్ జల్షాతో రూ.125 కోట్ల ఒప్పందంపై సంతకం చేసినట్లు తెలుస్తోంది. బెంగాలీ టెలివిజన్‌లో 'దాదాగిరి' అనే క్విజ్ షోను నిర్వహించిన తర్వాత, సౌరవ్ గంగూలీ బెంగాల్‌లోని ప్రతి ఇంటికి చేరాడు. నివేదిక ప్రకారం, ఇప్పుడు స్టార్ జల్సా అతని ప్రజాదరణను క్యాష్ చేసుకోవాలనుకుంటోంది. ఎందుకంటే, గంగూలీతో 4 సంవత్సరాల ఒప్పందంపై రూ.125 కోట్లకు సంతకం చేసింది. ప్రతిగా, గంగూలీ బిగ్ బాస్ బంగ్లాకు హోస్ట్‌గా వ్యవహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అంతే కాకుండా, ఆ ఛానెల్ కొత్త క్విజ్ షోను కూడా తీసుకురాబోతోందంట. ఈ రెండు షోలు వచ్చే ఏడాది నుంచి ప్రసారం కానున్నాయి. వీటి నిర్మాణ పనులు జులై 2025 నుంచి ప్రారంభమవుతాయి. ఆ నివేదికలో, సౌరవ్ గంగూలీ తన కొత్త ఒప్పందంతో సంతోషంగా ఉన్నానని చెప్పినట్లు పేర్కొన్నారు. స్టార్ జల్షాతో అనుబంధం కలిగి ఉండటం ఆయనకు సంతోషంగా ఉంది. తాను, స్టార్ జల్షా ఇప్పుడు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తామని, ఇది నాన్-ఫిక్షన్ కార్యక్రమాలపై దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు.క్రికెట్‌కు అతీతంగా ప్రజలతో కనెక్ట్ అవ్వడం తనకు ఎప్పుడూ ఇష్టమని గంగూలీ అన్నారు. స్టార్ జల్షాతో ఈ అవకాశం మరింత లభిస్తుంది. ప్రజలను ప్రభావితం చేసిన నిజ జీవిత కథలను ఎదుర్కొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 2021లో తొలిసారిగా ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ అయ్యాడు. ఈ ఏడాది ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యాడు. 2021 సంవత్సరంలో అనిల్ కుంబ్లే స్థానంలో గంగూలీ ఈ పాత్రలో నియమితులయ్యారు.

# అమెజాన్, వాల్‌మార్ట్‌లపై నిబంధనలకు పాతరేయాలి










భారత రిటైల్ రంగం, చిరు వ్యాపారాలు తీవ్ర ప్రమాదంలో పడేలా అమెరికా ఒత్తిడి ప్రారంభమైంది. తమ దేశానికి చెందిన అమెజాన్, వాల్‌మార్ట్ లాంటి ఇ-కామర్స్ సంస్థలపై ఇండియా విధిస్తోన్న ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని పట్టుపడుతోందని డొనాల్డ్ ట్రంప్, పరిశ్రమ ఎగ్జిక్యూటివ్స్, లాబీయిస్టులు, యుఎస్ ప్రభుత్వ అధికారుల్ని ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ మంగళవారం ఓ కథనం ప్రచురించింది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై ఇటీవల 26 శాతం టారిఫ్‌ను విధించిన విషయం తెలిసిందే. దీన్ని తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ.. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా యుఎస్ ఇ కామర్స్ సంస్థలపై అమలు చేస్తోన్న పలు నిబంధనలను తొలగించాలని చర్చల్లో అమెరికా ఒత్తిడి చేసిందని తెలుస్తోంది.భారత్‌కు చెందిన ఇ-కామర్స్ రంగంలోని సంస్థలకు ఇస్తున్న స్థాయిలోనే మిగితా అన్ని సంస్థలకు సమాన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. గతేడాది వాల్‌మార్ట్ అధినేత మెక్‌మిలన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమై భారత్‌లో ఈ కామర్స్ కంపెనీలపై ప్రభుత్వం విధించిన నిబంధనలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. భారత్‌లో అన్ని సంస్థలకు ఒకే విధానాన్ని అమలు చేసేలా చూడాలని కోరారు. భారత్‌లో ఇ-కామర్స్ మార్కెట్ విలువ 125 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.10 లక్షల కోట్లు)గా ఉంది. ఇందులో అమెజాన్, వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్ కీలక వాటాను కలిగి ఉన్నాయి. అమెజాన్‌కు 4 కోట్లు, ఫ్లిప్‌కార్ట్‌కు 5 కోట్ల చొప్పున డైలీ యాక్టివ్ వినియోగదారులున్నారు. అమెజాన్ 32 శాతం, ఫ్లిప్‌కార్ట్ 38 శాతం చొప్పున మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. భారత్‌లో విదేశీ ఇ-కామర్స్ సంస్థలు ఇతరులు తయారు చేసిన వస్తువులను మాత్రమే విక్రయించాలని ప్రధాన నిబంధన ఉంది. విదేశీ యాజమాన్యంలోని ఆన్‌లైన్ కంపెనీలు ఇన్వెంటరీ కలిగి ఉండటంతో పాటు, వినియోగదారులకు నేరుగా అమ్మడంపై నిషేధాలు ఉన్నాయి. కాగా.. దేశీయ కంపెనీలు సొంతంగా తయారు చేసుకున్న ఉత్పత్తులను విక్రయించుకోవడానికి వీలుంది. దీన్ని ప్రధానంగా అమెరికా తప్పు పడుతోంది. దీనిని టారీఫేతర అడ్డంకిగా అమెరికా ఆరోపిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పరిమితిని కూడా ఇలానే పొలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్‌తో చర్చల సమయంలో తమ దేశ ఇ-కామర్స్ దిగ్గజాల అభిప్రాయాలు, డిమాండ్‌లను అమెరికా చాలా జాగ్రత్తగా భారత్‌లో అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ అధికారి పేర్కొన్నట్లు ఫైనాన్సీయల్ టైమ్స్ వెల్లడించింది. ఈ క్రమంలోనే భారత ఇ-కామర్స్ మార్కెట్‌ను తమ సంస్థలకు అనుకూలంగా మరింతగా తెరవాలని భారత్‌పై ఒత్తిడి తీసుకొస్తోందని తెలుస్తోంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com